Regd No. M. 46 / M. 3813

10262

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషసం॥ర మార్గశిర బ॥ ౧ (౧-౩-౧౩౫౧ ఫ.) గురువారము ★ సంచిక ౫౬

రోస్టాఫ్‌నుండి జర్మనుల పలాయనము

౫ వేలమంది జర్మను సైనికులబలి

నవంబరు ౨౮–౨౯వ తేదులలో రష్యాజర్మనులయుద్ధమునుగురించి వచ్చినవార్తలన్నియును సోవియట్ ముఖ్యముగా రష్యనులవిజయమును తెలుపుచున్నవి. వాటిఅన్నిటిలో ఉక్రెయినులో ఇదివరలో జర్మనులుపట్టుకొనియుండిన రోస్టాఫ్‌ను రష్యనులు తిరిగి నవంబరు ౨౯వతేదిన ప్రవేశించి ౨౯వ తేదిన ఆక్రమించినారనునది గొప్పవిషయము. జర్మనుసేనలు ౫యిదువేలమంది సైనికులను ఇంకనుఅపారమైన యుద్ధసామగ్రిని బలియిచ్చి రోస్టాఫ్‌నువదలి టాగన్రాగ్ వైపు మరలిపోవుచున్నవట. జర్మనురేడియోలోకూడ ఈసంగతి ఒప్పుకొనబడినది.

క్రిమియాలో నవంబరు ౨౯వ తేదిన జర్మనుసేనలు ఒకదుర్గమును పట్టుకొనినవిగాని తర్వాత కొద్దికాలానికే అక్కడనుండి వదలిపోవలసివచ్చినట్లు రష్యనులప్పుడు ఎదురుదాడులుచేసిరి. జర్మనులక్కడ బాలక్లావానుపట్టుకొంటిమనుచున్నారుగాని నిజముధ్రువపడుటలేదు.

నవంబరు ౨౮వతేదిన రష్యనులసేనలు మాస్కోరంగమందు అనేకదిక్కుల ఎదురుదాడులలో జయముపొంది అనేకగ్రామములను పునరాక్రమించినవి. తూలాకుఉత్తరమున సెర్పుఖోవు ఆలెక్సినులమధ్య ఓకానదినిదాటి వచ్చిన జర్మను సేనలు వెనుకకుతరిమివేయబడినవి. ౨౯వ తేదిన తూలాకు ఆగ్నేయదిశన ౩౫ మైళ్లదూరములోనుండు స్టాలినోగోర్స్క్ పట్టణమునుండి ఎదురుదాడులనుచేయుచు వెడలినరష్యనులు రెండుగ్రామాలనుండి జర్మనులను వెనుకకు తరిమివేయగలిగిరి.

ఈమాస్కోరంగమందు జర్మనులు నవంబరు ౨౮వతేదిన ఒకపట్టణమునుపట్టుకొనిరట. వొలొకొలాంస్క్ పట్టణము తమస్వాధీనమైనదని జర్మనులు చెప్పుచున్నారుగాని ఈసంగతి ధ్రువపడలేదు.

తర్వాత నవంబరు౩౦వ తేదినవచ్చినవార్తలలో విశేషాలేమియులేవు. స్టాలినో గోర్స్క్ వైపున మరి౧౫గ్రామాలను రష్యావారలు ఆక్రమించి జర్మనులను తరిమివేసినట్లు తెలిసినది. లడోగా సరస్సువైపున ఒకరష్యాసైనిక దళము జర్మనుల వెనుకకొట్టుకొట్టచేయబోయెనుగాని, అప్రయత్నముభగ్నమైనది. ప్రవాసితమై లండనులోనుండు పోలిషు ప్రభుత్వపు ప్రధానిజనరల్ సికోర్స్కీగారిపుడు ఈనాడు ప్రధాననగరమగు కుయిబిషేవులోనున్నారు. వారురష్యాలోఉండే ౧౫౦ లక్షలమంది పోలీసుజాతియులందరిని చేర్చి ఒకసేనాదళముగా సిద్ధముచేయబోవుచుంటిమని చెప్పినారట. ఈసేనాదళము రష్యావారికిసహాయముగా పనిచేయునట.

లిబియాలో యుద్ధము

ఈయుద్ధమందు గొప్పగాచెప్పదగినవిశేషములేవియులేవు. బ్రిటిషువారిసేనలు టోబ్రుకునుండి యమున తమపక్షమునకే పోరాటమువైపువచ్చి వట్టి న్యూజిలాండుసేనలతో కలియుటచాలావరకు పూర్తియైనది. టోబ్రుకును తూర్పునుండి ముట్టడించియుండిన ఇటాలియను సేనలు అక్కడినుండి బ్రిటిషువారిచే ఊడ్చివేయబడినవి. ఈపూర్వమే నవంబరు ౨౭వతేదిన బ్రిటిషువారు ఎల్ ఎల్ హామెడ్‌కు ఉత్తరమువనుండు ఒకదుర్గమును పట్టుకొన్నారట. ఇంతవరకుపోరాడుచున్న జర్మనుసేనలు బార్డియాకును హల్ఫాయాకును సిడీఅజీజాకును మధ్యన ఇతరశత్రుసేనలతో నవంబరు ౨౯వ తేదినకలిసి సిడీరెజెహెడు పడమటయుద్ధముచేయుచున్న ప్రధానశత్రుసేనను కలిసికొనుటకై పడమటిదిశగా పోవుచుండెను. అపుడుబ్రిటిషుసేనలు వాటివాని పోరాడి ఓడించగా అవివాయవ్యదిశకు మరలిగాంబట్ వైపువదలినవి. కానిఅంతటితో శత్రువులు నూసకొనక నవంబరు ౨౯వ తేదిన మరల పడమటివైపుకు నడవనారంభించగా మరలబ్రిటిషుసేనలు వాటివాని పోరాడినవి. ఈపోరాట మమరునాడు గూడసాగినది. జర్మనుసేనలు బార్డియాను ఖాళీచేసిపోయినవట. సిడీఉమరీలోను అక్కడిచుట్టురెండు గ్రామాలలోను, జర్మనుసేన ఉన్నదట.

నవంబరు ౩౦ వ తేది నాడువచ్చిన వార్తలవల్ల బ్రిటిషుపహరా సైనికదళములు జెదబియాకును, బెంఘాజికినిమధ్యనుండు సిర్తెకొసముద్రతీరము మీదికి పోయినవి.

నవంబరు ౧౭వతేదిన జరబూబునుండి బయలుదేరిన బ్రిటిషుపటాలములు ౨౩వతేదిన జాలో వెలుపలనుండు ఆగిలాను, ఇతరరాను వశపరచుకొని, ౨౫వ తేదిన జాలోనుపట్టుకొనినవి.

జపానుకలిగించుచున్న ఆందోళన

జపానుఅమెరికాలకు జరుగుచున్న సంభాషణ లఫలితమింకను ఎటుగాని తేలినట్లుగాధిరవార్తరాలేదు కాని అమెరికావారు జపానుసేనలను చైనానుండియు, ఇండోచైనానుండియు లేచిపోవలెననియు, పసిఫిక్ ప్రాంతముమీదికి దండయాత్రచేయరాదనియు కోరినట్లుకనపడుచున్నది. కార్డెల్ హల్‌గారు జపానుప్రతినిధికురుసుగారి కిచ్చిన లేఖ జపానుమంత్రివర్గమునకు పంపబడెను. ఈలేఖ ౨౮ వ తేదిరాత్రి జపానుకుచేరెను. దానిని గురించి ౨౯వ తేదిమంత్రివర్గము ఆలోచించెను. కాని మంత్రివర్గమువారినిర్ణయము అమెరికాకింకను చేరలేదు. ఇంతలోనే అసాధారణమైన వార్తాప్రకటనయించినది. కొన్నిరోజులు విశ్రాంతికొరకై ప్రధాన నగరమునుండి 'వారంస్ప్రింగ్సు' అనుచోటికి ౨౯వ తేదిన పోయినరూజ్వెల్టుగారు వెంటనే ప్రధాననగరమునకు తిరిగివచ్చుటకు ౩౦వ తేదిన తీర్మానించుకొనినారు. సింగపూరులో బ్రిటిషు సైనికుల సెలవులన్నియు రద్దుచేయబడినవి, పనులలోనుండుటకు హెచ్చరికచేయబడినవి. అమెరికావారి ఫిలిప్పైన్సులోను, మానిలాలోను సేనలు, నౌకాదళములు మెలకువలోనున్నవి. ఆస్ట్రేలియా మంత్రివర్గము అవసరసమావేశములలో నున్నది. ఇండోచైనాలో జపానుసేనలు,విమానములు విస్తారముగా చేర్చబడుచున్నవి. జపానువారు థాయిలాండుపై దండయాత్ర జరిపెదరని అనుమానమును అమెరికను విలేఖరులు వెలిబుచ్చినారు. నిజమేమో చూడవలసియున్నది.

అమెరీగారి అసత్యవచనములు

అమెరీగారిటీవల మాంచెస్టరులో ఇచ్చిన ఉపన్యాసమునుగురించి లండనులోని "డెయిలీహెరాల్డు"పత్రికయొక్క విలేఖరి గాంధిమహాత్ముని ప్రశ్నించగా వారిట్లుఅభిప్రాయమిచ్చినారు. "అమెరీగారుమాంచెస్టరులో చెప్పినమాటలవల్ల వాకేమి క్రొత్తగాకలిగిన అభిప్రాయముకేదు. అమెరీగారు క్రొత్తగాఏమిచెప్పలేదు. నేనుఇంతకంటె ఏమియెక్కువచెప్పజాలను. అమెరీగారికి కొన్నిఅభిప్రాయములున్నవి, వారు అఅభిప్రాయాలనంటుకొనుటకు వారికిహక్కున్నది. కానివారికిఇండియావిషయములో నాకుతెలిసినంత తెలియును,

ప్రభువుగారి దర్శనం

నవాబ్ బహద్దరుయారుజంగుబహద్దరుగారును అబ్దుల్ హసన్‌సయ్యదలీఅద్వకేటుగారును ౨౭వ తారీఖునాడు మ.ఘ.వ. నిజాంగారితోకలిసిరి. ప్రొద్దున ౧౧-౩౦ గంటలకువెళ్ళిరి. అప్పటినుండి మధ్యాహ్నము ౧-౨౫గంటలవరకు మ. ఘ. వ ప్రభువుగారితో మాట్లాడిరి

ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌సంఘ కార్యనిర్వాహకవర్గమువారు అల్లామామష్రిఖీఅను ఖాక్సారు నాయకుడు జైలులో ఉపవాసాలుచేసి కృశించి పోవుచున్నాడని గమనికపడుచు హైద్రాబాదు సంస్థాన ప్రభుత్వమువారు బ్రిటిషిండియా ప్రభుత్వమువారితో సంప్రతించి వారిని విడిపించునట్లు చేయవలెనని తీర్మానించిరి.

... ...

ఇదివరలో యాదగిరిపల్లిజాతర స్థానిక జాతరగవర్నమెంటుచేతనుండునని ప్రభుత్వ ప్రకటనకాఖవారు తెలిపిరి–ఇప్పుడు అందరును పోవచ్చునని మరల తెలుపుచున్నారు.

... ...

హైద్రా పురపాలక సంఘము ఒకవాడనుండి ప్రత్యేకము ఎన్నికలు ౯ బహమన్‌నాడు జరుగును–౫నాడు (శ)వ వాడలోని ఉద్యోగులు ఓటిచ్చుటకు అవకాశము కల్పించుటకై అనుమతిని ప్రభుత్వమువారిచ్చియున్నారు.

... ...

౨౫వ తారీఖునాడు హైదరాబాదు నగరములో అష్టుర్ పోలీసువారిద్దరు కొట్లాడుకొన్నారు–ఒకడుషంకోకని పొడిచిచంపినాడు.

... ...

హైద్రాబాదు పురపాలకసంఘములో బండ్లమీదను కూలీలద్వారాను సినిమాప్రకటనలు ప్రకటించువిషయములో చర్చవచ్చెను. ఇదివరలో మోటారులపై సినిమాప్రకటనలు తీసికొనిపోవుచుండిరి. ఇప్పుడు పెట్రోలుకొరత అయినందున మోటారునువదలి బండ్లపైన ప్రకటనలను తగిలించి ప్రచారముచేయుచున్నారు. కావున అట్టిబండ్లకును పన్నుతగిలించవలెనని చర్చకువచ్చి ఒకదానికి అడుగునకు సెంటు లెక్కన పైకమును తీసుకొనునట్లు నిర్ణయించిరి.

... ...

స్వామి స్వతంత్రానందుగారు ౨౫వ నవంబరునాడు హైద్రాబాదునగరములో ఉస్మానియా విద్యాపీఠమును తిలకించిరి, కారవానులో పరస్వతీగీతా పాఠశాలను తిలకించిరి– ధూల్‌పేటలోని ఆర్యసమాజమును చూచిరి. అచ్చటియుడకుల వ్యాయామములను చూచి చాలా ఆనందించిరి.

శ్రీనిజాంరాష్ట్ర ఆంధ్రమహిళా సభాధ్యక్షురాలిపర్యటనము

శ్రీనిజాంరాష్ట్ర ఆంధ్రమహిళా సభాధ్యక్షురాలు శ్రీరంగమ్మ ఓబులరెడ్డిగారు ౪ బహమను ఆదివారమునాడు మధ్యాహ్నము ౨ గంటలకు నల్లగొండలో స్త్రీలసభజరుపుదురు. ౫ బహమన్‌ఉదయము ఎనిమిదిగంటలకు పాఠశాలలను ఇతరకేంద్రములను చూచెదరు, తిరిగి ఆరోజునాడే ౪ గంటలకు కోలనుపాకలో స్త్రీలసభ జరిపెదరు. ౬ బహమన్‌నాడు ౪ గంటలకుబీబీ నగరములో సభజరిపెదరు. కనుక ఆ స్థలముల లోని స్త్రీలు ఆసభలలోతప్పక పాల్గొనగలరు.

యల్లాప్రగడ సీతాకుమారి
స్థాయిసంఘకార్యదర్శిని

"కావున ఈమాటలను పదేపదేచెప్పుటవల్ల వారేదానికి గాని ఇండియాకు గాని వారు మేలుచేయుటలేదు, ఇదివరకుచెప్పినఅసత్యములనే పదేపదేచెప్పుటవల్ల అసత్యముసత్యముగామారదు"

ఆంధ్రరాష్ట్రమును నేనాపలేదు

సి. రాజగోపాలాచారి గారి ప్రకటన

బెంగుళూరు, నవంబరు౩౦

పూర్వము మదరాసురాష్ట్ర కాంగ్రెసుమంత్రి వర్గకాలమందు ప్రధానిగనుండిన శ్రీయుత సి. రాజగోపాలాచారిగారు ఈక్రిందిప్రకటన గావించినారు:—

పోయిన గురువారమునాడు. నేను "మదరాసుమెయిలు" పత్రికయొక్క సంపాదకునికి ఈ క్రిందిలేఖను పంపియుంటిని– ఆపత్రిక ప్రకాశంగారికుపన్యాసమును ప్రకటించి దానినిగురించి ఒక సంపాదకీయమును గూడ ప్రకటించియుండెను.

ఆంధ్రరాష్ట్రమును మదరాసు రాష్ట్రమునుండి విడదీయకుండ అడ్డుటకు ఏవిధముగనో నేను కారకుడనని ఆంధ్రమహాసభయందు సూచనగా కొన్ని ఆరోపణలు చేయబడినట్లు అనంతపురమువద్ద మీ ప్రతినిధి ఇపుడేచెప్పినాడు–రైలుబండి ప్రయాణము చేయుచుండగా అతడు "మద్రాసుమెయిలు" పత్రికయొక్క ఒకప్రతిని నావద్ద ఉంచిపోయినాడు–ప్రకాశంగారు బయలుపెట్టినారని చెప్పినటువంటి దానిపై ఆధారపడి కొన్ని విచిత్రములగు డొంకతిరుగుడువాదములతో అవి మీయొక్క సంపాదకీయవిమర్శను వ్రాసినట్లు కనిపించుచున్నది. విధేయుడను అమలుజరిపించుఅధికారముచేతిలోగల ఎవడో ఒకడు ఆంధ్రరాష్ట్రమును కోసచేయుసూచనను ప్రతిఘటించుటకు కారకుడని మీయుసూచనచేసినట్లు కనిపించుచున్నది. ఇందులో నన్నే ఉద్దేశించినట్లు నేను తలచుచున్నాను అదినిజమైనచో నేనుచెప్పగలిగినదంతయు, ఈఆపత్యము నాకుఆశ్చర్యముగలిగించినదనియే. ప్రత్యక్షముగాని చాటుగ గాని నేను ఆంధ్రరాష్ట్రమునువిడదీయుటకు అడ్డుపడలేదు. అట్లుఅడ్డుపడుటకు మరొకరినిపురికొల్పనులేదు. నేనుగాని పూర్వప్రభుత్వమునందు నాతోడిమంత్రులుగాని అసూచనను అపివేయుటకుగాని గవర్నరుకుగాని ఇండియామంత్రికిగాని చెప్పియుండలేదు. ఈదుర్మార్గపుఅసత్యమును మీరుప్రకటించుటకిష్టపడుట నాకాశ్చర్యముగానున్నది. ఈఅసత్యమునకుశిష్టపరిహారము నివ్వవలసినదని మీపైదావా చేయుటకు నేనుఇపుడు ప్రయత్నించకుండుటకు కారణము నాకువేరే ముఖ్యకార్యములుండుటయే"

ఇది నేనుపంపినలేఖ దీనివెంట నేనీను ఈమాటలుచేర్చినాను. "వెంటనేఈలేఖను ప్రకటింపకేయుదురు.శీఘ్రముగనుచెప్పకుండ విచారమును మీరుతెల్పదరనిమీ న్యాయబుద్ధికివదలివేయుచున్నాను"

నేనునాడుకొంతకాలువేచియుంటిని కాని "మదరాసు మెయిలు"సంపాదకుడు నాశుద్ధనిరాకరణవచనమును ప్రకటించదలచలేదు. మొదటచేసినని రాధారమగు ఆరోపణను సంపాదకీయవ్యాసమందు ఏమాత్రము ఏమరకుండ క్రిందగీటుగీచి మనస్సులలో నాటుకొనునట్లుచేయుటకు చూపి నశ్రద్ధను ఈవిషయమున వారుచూపలేదు. అందువల్ల నేనుదీనినిఇతరపత్రికలకుపంపవలసివచ్చినది–

ఇపుడుప్రారంభించినట్టి నిందాప్రచారముస్పష్టముగా నన్నుద్దేశించినట్టిదే. అందరివిషయమున ఆంధ్ర ప్రజల కు చాలాముఖ్యమైన ఒకవిషయమున పక్షపాతముపురికొల్పునట్లు చాలతెలివితో ఏరుకొనబడినది– ప్రకాశంగారి వారిప్రజలసంగతియును వారల కార్యక్రమములను తెలుసును ఆయనను వారలకునాసంగతి ఈమాటకితెలిసిపోయియుండునసియు, ఆంధ్రరాష్ట్రమును వేరుగాఏర్పాటుచేయుటకు ప్రతికూలముగా నేను రహస్యముగు ప్రతికూలక్రియలను చేసితినను దురారోపణలను వారలునమ్మరనియు కేవలమాత్రమైనను ఒప్పుకొనరనియు నాకాశగలదు– ప్రధానమంత్రిగానుండి ఆంధ్రరాష్ట్రమును విడదీయవలెనని స్పష్టముగా గట్టిగాచెప్పినతర్వాత, అవెంటనే గవర్నరుగారికి దానిక్వతిరేకముగాచెప్పి ఆసూచనను భగ్నముచేయవలెననిసూచించినచో గవర్నరుగారివద్ద నాకెక్కడగౌరవముండగలదు గవర్నరుతో నామైత్రినిద్ర్ఢపరచుకొనుటకు నాకది మార్గముకాదు. తనతోడిమంత్రులలో నేయొక్కరును గారిని చెప్పినదానికివిరుద్ధముగాచేయగల ఒకడుప్రకాశంగారుచెప్పినట్లు విచిత్రముగచేసిరని ప్రకాశంగారు ఏఆధారముపై ఎవరుచెప్పిన సంగతిపై చెప్పినారో నాకుతెలియదు–నన్నే వారుద్దేశించినచో, మదరాసుమెయిలుస్పష్టముగా ఆక్షేపించినది ప్రకాశంగారికి సమాచారమెవరొసగిన మూలము ఎంతనమ్మదగినదైనను, అదిఅసత్యమని నేను చెప్పుచున్నాను.

అతృప్తిచెందినవారలు నిందావచనములకుదిగుటకిది ప్రథమముకాదు–ఆంధ్రులు ఈనిరాధారమైననిందనునిరాకరించి నాకు న్యాయముచేసెదరని నాఆశ. ప్రతికూలురనుఒప్పించుట ఉద్యమమునకు సేవచేయుటరేయగుచో దానిని ప్రకాశంగారికంటెనేనెక్కువచేసితినని నేనుచెప్పగలను–మునుగులో మంకెనములాడుటవలన నీచాతినీచమైనదిందనూడ నిజముతెలియవచ్చును–కాని కొంచెము పరిశీలించి చూచినచో, అదినమ్మదగనిదల్ల బొల్లి కల్పనయని తేలగలదు,

సర్దారుపటేలుగారికి గాంధిమహాత్ముని చికిత్సాపరిచర్య

ఇంతవరకును గాంధిమహాత్మునివద్ద వారుచెప్పినప్రకారము చికిత్సపొందుచుండిన సర్దారు వల్లభ్ భాయిపటేలుగారు బొంబాయికి పోవుచున్నారు– వారికిచాలానయమయినది, కానివారింకను ద్రవాహారమునే సేవించుచున్నారు– గాంధిమహాత్ముడు వారికిమర్దనచికిత్స ఉదయమునతొట్టిస్నానము, రాత్రివేళలకడుపుపైమట్టి, బురదపట్టీలు ఈచికిత్సలుచేయించుచుండిరి–

కౌలుదారులగు రైతుల రక్షణము

శాసనసభలో ప్రభుత్వమువారు

బిల్లును ప్రతిపాదించుట

కొంతేండ్లక్రిందట ప్రభుత్వమువారీ విషయమునుగూర్చి విచారణచేయుటకొక కమిటీని ఏర్పరచిరి. ఇప్పుడున్న నిబంధనలు అసామీలకు, షిక్మీలకు అనుకూలముగనున్నవనియు, షిక్మీదారు పన్ను చెల్లించుచున్నంతకాలము పట్టాదారులతనిని తొలగించజాలరనియు ఆకమిటీవారు తెలిపిరి.

ప్రస్తుతమున్న ఖానూనులో అసామీ, షిక్మీదారుల హక్కులు స్పష్టముగ చెప్పబడి యుండలేదు. ఉదాహరణార్థము హైదరాబాదు రెవెన్యూ ఖానూనుయొక్క ౮౭-వ సెక్షను ననుసరించి పట్టాదారులకును అసామీ షిక్మీకును మధ్యనున్న కౌలుపరిమితిని గురించి ఒడంబడిక లేనిపక్షమునను, అసామీషిక్మీ ౧౨-ఏండ్లు నిరంతరాయముగ భూమిననుభవించుచున్న పక్షమునను అసామీషిక్మీ శాశ్వతముగ భూమిననుభవింపవచ్చును. కాని అసామీషిక్మీ ఒక్కడనో గాని ౧౨-ఏండ్లపాటు ఒకే భూమిననుభవింపనీయరు సాధారణముగా ౧౧-ఏండ్లవరకుమాత్రమే వీరికి భూములు కౌలుకీయబడును. అంతేకాక ఒడంబడికలొక్కొక్కప్పుడు నోటిమాటగాగాని ఒకొక్కప్పుడు వాతమూలకముగ గానియుండును. పట్టాదారులు తమహక్కులను కాపాడుకొనుటకై వ్రాతమూలకమైన ఒడంబడికను చేసుకొనరు. ఒకరైతు అవిచ్ఛిన్నముగ ౧౨-ఏండ్లు భూమిననుభవించుచున్నను వ్రాతమూలకములయిన ప్రమాణములు లేకపోవుటచే భూస్వామియట్లు కాదనవచ్చును. అందుచేత సామీషిక్మీదారు ఎంతకాలము వ్యవసాయము చేసినను పట్టాదారుగాని షిక్మీదారుగాని ఎన్నటికీ కాజాలడు.

హైదరాబాదు ల్యాండు రెవెన్యూకోడు ౮౭-వ సెక్షను క్రిందనున్న వివరణముకూడ ఒకగొప్ప ఇబ్బందిని కలిగించుచున్నది. అందిట్లున్నది "అసామీషిక్మీ ఒక్కసంవత్సరముకన్నా ఎక్కువకాలము భూమిననుభవింపక అకాలములోపల భూమిని తనస్వాధీనముచేయుమని అసామీపైయెట్టిచర్యయు తీసుకొననిగాని అతనియాక్రమణము అవిచ్ఛిన్నమైనదిగా పరిగణింపబడదు. ముఖ్యముగ చేసికొనిన ఒడంబడిక పూర్తియైనవెంటనే పట్టాదారు కౌలుదారగు రైతునుండి భూమిని లాగికొనుట కవకాశమిచ్చిన ప్రస్తుతశాసనము న్యూనతలనిన యవసరమేర్పడెను. కౌలుదారగు రైతులు చిరకాలమునుండి భూమిని స్వాధీనపరచుకొనియున్నను పట్టాదారుతాను కోరుకొనుసంవత్సరమునకే భూమినిచ్చి తిరిగివచ్చును.

ఈవిధముగ నెట్లుచూచినను ప్రస్తుతఖానూను అసామీషిక్మీలకనుకూలము లేదు. అందుచేతనే వారిప్పుడును పట్టాదారులదయాధర్మములపై యాధారపడియుండుటయు పట్టాదారులతమయిష్టమువచ్చినంతకాలము భూమినిచ్చి ఇష్టములేనప్పుడు లాగివేసుకొనవచ్చును.

కమిటీవారు బొంబాయి ప్రెసిడెన్సీయాక్టు ననుసరించి ఒకశాసనమును నిర్మించిరి. ఇది శాసనముగ అంగీకరింపబడుచో ఖాల్సాభూములకే గాక ఇతరప్రాంతములకును ఇది చెల్లునట్లు చేయవలెనని శిఫార్సు చేసిరి.

బిల్లులోని అంశములు

ఆరేండ్లకాలము ఏదేని ఒకభూమిని సేద్యము చేసిన అసామీ షిక్మీలు సంరక్షిత అసామీషిక్మీలుగా పరిగణింపబడవలెననియు అట్టివారిదగ్గరనుండి భూములనుండి వారు పన్నులుసరిగా చెల్లించుచున్నంతకాలము, వారు భూమిని శాశ్వతముగ చెడగొట్టనంతకాలమువరకు వారు వెడలగొట్టబడరాదు. భూస్వామితాను స్వంతముగ వ్యవసాయము చేసికొనగోరినగాని, లేక వ్యవసాయేతర కార్యమునకై భూమిని వినియోగింపదలచినగాని షిక్మీదారు భూమిని భూస్వామికి తిరిగియిచ్చివేయవలెను.

భూస్వామికిని సంరక్షిత అసామీ షిక్మీకిని పన్నువిషయమై తగవులు కలిగినపుడు ఏపక్షమైనను తహసీలుదారుకు ఫిర్యాదు చేయవచ్చును. న్యాయసమ్మతమైన పన్ను నిర్ణయించుటకు తహసీలుదారుకు హక్కు కలదు. దీనిపై తాలూక్దారుదగ్గర అపీలుకూడ చేయవచ్చును. తుదిపరిష్కారమును ప్రభుత్వమువారు చేయుదురు.

భూస్వాముల హక్కులుకూడ సంరక్షింపబడినవి. పన్ను సరిగా ఇచ్చుచున్నంతకాలమే అసామీషిక్మీ భూమిని సాగుచేయగలడు. స్వంత వ్యవసాయమునకై భూమి కావలసివచ్చినచో భూస్వామి అసామీషిక్మీని తొలగించవచ్చును. పంటలు సరిగా పండకపోయినప్పుడు ప్రభుత్వమువారు మాఫీలుగాని బరాయిందాలుగాని ఇచ్చినప్పుడు తదనుగుణముగ కౌలుదారులకుకూడ పన్ను మాఫీగానిబరాయిందాగాని చేయవలెను.

ఈశాసనము అమలులో పెట్టబడినతరువాత పదేండ్లకుతక్కువకాకుండ కౌలివ్వవలెను. సంరక్షితఅసామీ షిక్మీలలో చేరని అసామీ షిక్మీల లాభమునకై ఈదఫా చేర్చబడినది.

బిల్లుననుసరించి ప్రభుత్వమువారు ప్రత్యేక ప్రాంతములలో అసామీ షిక్మీలు ఎంతపన్నీయవలెనో నిర్ణయింతురు. ఇదిఅటవిక జాతులయొక్కయు బొత్తిగా వెనుకబడియున్న రైతులలాభమునకు చేయబడినది.

ఈశాసనము క్రింద భూస్వాములు తాము తీసికొనవలసిన పన్నుకు అసామీ షిక్మీలకు క్రమమయిన రసీదులీయవలెను. అట్లీయనిచో అట్టివారికి నూరురూపాయలవరకు శిక్ష విధింపబడును. న్యాయబద్ధమయినపన్నే గాని మరెట్టివిధమయిన పట్టీలు వసూలుచేసినను అట్టిభూస్వాములు ఒకవేయిరూపాయలవరకు జరిమానాచెల్లించవలసిన శిక్ష నొందుదురు.

—

శ్రీమదహోబిల పీఠాధీశ యోగీంద్ర వియోగము

శ్రీ అహోబిలమఠములో ౪౧ వ పట్టములో మాఘాభిషిక్తులైయుండిన జ్ఞానానుష్ఠానశీలురైన శ్రీలక్ష్మీనృసింహ శఠకోపయతీంద్ర మహాదేశికులవారు శ్రీరంగక్షేత్రములో దశావతారసన్నిధిలో ఆచార్యులు కార్తీకశుద్ధ షష్ఠి (౨౫-౧౦-౪౧) శనివారంనాడు ఉదయం ద్వయానుసంధానము చేయుచు అప్రాకృతమైన శ్రీవైకుంఠలోకమును అలంకరించినారు. వీరికోరం ప్రథమపడిలి ప్రాణవాయువు శరీరబహిర్గతమైన-ది-అసమయములో ఓంకారశబ్దము గట్టిగా అక్కడ వినబడినది. వీరు నివాసములో ఆసన్నులైనవారిచేత వినబడినది. వీరయిజాతురీయాశ్రమములో సుమారు ౨౦ చాతుర్మాస్యములు చేసియుండిరి. వీరుసుమారు ౧౦ సంవత్సరములు శ్రీభాష్యాదిగ్రంథములను శిష్యులకుపదేశించిరి. వీరు ౨ గ్రంథములనురచించిరి. ౧ శ్రీలక్ష్మీనృసింహధ్యానసోపానం, ౨ శ్రీశేషగిరి స్తుతి, ౩-దశావతార వేదపాదస్తుతి, ౪-నిత్యప్రార్థనాకారికావళి, ౫-ఆచార్యానుచర్య,౬-మహాస్వామిగద్యం-మంగళం. ౨౨౦౦ సంపాదించిన సంస్థలు తమభూములను శ్రీనృసింహారాధనమునకై ఖరీదుచేసినారు శ్రీమఠములకై ధారణమునకై ౩౫౦౦ రూపాయలును ౨౦౦౦ రూపాయలుచేత స్థిరముగా మఠములనుకట్టించిరి.

ఒకసమయములో సుమారు ౧౨ సంవత్సరములకు పూర్వము ౩౦౦ కొండ రంగనాథాచార్యులు అనేకచతుస్త్రపండితులైన ఒకస్వామిని ఆస్థాననిర్వహణమునకై తురీయాశ్రమమును ఇచ్చిరి. వీరు పట్టాభిషిక్తులై ఇప్పుడు ఆస్థాన నిర్వహణము చేయుచు శ్రీలక్ష్మీనృసింహాది పాదుకాపరిచర్య చేయుచు శ్రీరంగములో వేంచేసియున్నారు. ఆ సెలవులో సంచారముగా ఉత్తరదేశయాత్ర చేయగలరు.

శ్రీమతి గద్వాలమహారాణి గారున్ను చాలద్రవ్యము ఖర్చుపెట్టి శ్రీమాణిక్యపరిపాలనం తిరుతధ్యయనోత్సవం మొదలయిన కైంకర్యములను శ్రీవైష్ణవోత్తములచేత చేయించిరి. శ్రీవారి దివ్యపాదుకలు కృష్ణానదిలో వెంచేసి చేయబడినవి. శ్రీమాణిక్యపరిపాలనం అచ్చటజరిగినది. పాదుకాపురస్సరముగా శ్రీవైష్ణవులందరును ఆ కల్పధోత్సవము నాచరించిరి. ఇట్లు నివేదకుడు

మా. వెంకటరాఘవాచార్యులు
వ్యాకరణశిరోమణి
చిలుకూరు

ఖమ్మంహరిజన సేవాసంఘము

ఖమ్మంమెట్టునందు హరిజనసేవాసంఘము సుమారు మూడుసంవత్సరములనుండి ఎక్కువశ్రద్ధతో పనిచేయుచున్నది. ఇందుకుస్థానికవర్తకుల అగ్రగణ్యులే కారణము. ఉదారులగు వారెందరో అనేకవిధముల సహాయముచేయుచున్నారు. శ్రీ అనుమాల వెంకటాద్రిగారు సుమారు౫౦౦ ఖర్చుంచి దీనబంధు హరిజనపాఠశాలాభవనము కట్టించుచున్నారు. పనిపూర్తికావచ్చినది. శ్రీకొల్లూరి వెంకట్రామయ్యగారు ౦ హరిజనవిద్యార్థివసతి భవనమును శ్రీ బారికమాళ్ళ కిష్టారావుగారు కట్టించుటకు ప్రయత్నములు సలుపుటయేగాక దానాపురవగము పైకమును సంఘమునకుపంపిపోవుచున్నారు. ఈవిధ ప్రతిక్షణముకొరకై అనుజ్ఞకొరకై కార్యకర్తలు చురుకుగా పనిచేయుచున్నారు. త్వరలో రాగలది మనస్మృతమగుచున్నది. ఇట్లే అనేకమంది అనేక ప్రార్థనములను చేసియున్నారు. కార్యకర్తలు ఎక్కువఉత్సాహముతో పనిచేసినచో హరిజనసేవ వికసింపగలదు. సెలచందాను కార్యదర్శి శ్రీ మిట్టపల్లి నరసింహముగారు యింకెవరకును శ్రద్ధతో కష్టించేయుచునే యున్నారు. వారికితోడుగా ఉత్సాహముగల యువకుని సహాయకార్యదర్శిగా ఏర్పరచుట కార్యకర్తల విధియైయున్నది. కేవలము కార్యదర్శిగారు శ్రమపడవలసివచ్చును. ఈసంఘముయాజమాన్యమున రెండుపాఠశాలలు పనిచేయుచున్నవి మూగురు ఉపాధ్యాయులుగలరు. సుమారు డెబ్బదిమందివిద్యార్థులు విద్యనేర్చుకొనుచున్నారు-ఈకరువుదినములలో నేగాక వారికొరకై అన్న కష్టములతోడ్పడుట చేతిపనులను యీపాఠశాలలయందు ఏర్పాటుచేయుట అవసరమని కార్యకర్తలు గుర్తించవలెను.

హైస్కూలులో చదువుకొను బీదవిద్యార్థులు తమగృహములందు భోజనవసతిలేక తల్లిదండ్రుల నిర్బంధముచే కూలి నాలికి పంపబడవలసి వచ్చుచున్నది. అట్టిహైస్కూలువిద్యార్థులు సుమారు అరడజనుమందియున్నారు. వారికిభోజనవసతి ఏర్పాటుచేయించుటయేగాక వారినదవదినసర్గరాలను చక్కచేయుటయందును శ్రద్ధగైకొనవలయును-

హరిజనవాడయందు ఒక్క బావియైనను లేనందువలన పాటశాలల అవరణయందే మంచినీటిబావిత్రవ్వవలసి యున్నది. నావిగచ్చరాతితో కట్టించినారగనరుకు మంచినీటి సదుపాయము కలుగజేయుట తప్పనిసరి.

ఇట్లు హరిజనసేవకుడు
యల్లాప్రగడ కృష్ణమూర్తి

—

చిరుతపులితో పోరాటము

(ఉ. వి.)

బాల్లాపురంబాగీరు, డై ౨.౨

మెదకుజిల్లాలోని బాల్లాపురంబాగీరుకు సంబంధించిన ఇవాయిదుపురంలోని ౨౩-ఏండ్ల ఇద్దరుకురుమవాండ్లు కొన్నిదినములక్రింకట గొర అనుమేపుకొనుటకై అడవికిపోయిరి. వాడుకచుంవారుఒకగుట్టసమీపమున పోవుచుండగా ఒక చిరుతపులివారికంటబడి ఒకగుహలోనికి దూరెను-వీరువురునుఆక్కడి గుట్టపైకెక్కి చిన్నచిన్న రాళ్లతో దానినికొట్టసాగిరి. అదిగాండ్రించుచేయు పాగెను. అంతకంతకువీరిరాళ్ళదెబ్బలబాధ ఎక్కువకాగా అపులికోపముతో లింగముఅనువానిపైకికి దానిగొంతుకపట్టుకొనపోయెను. వాడుబానిని తన్నుచుకొని పులిపైబడి తనచేతులబొటనవ్రేళ్లను దానికన్నులలోనికిగుచ్చి దానికసగొట్టవ్రయత్నముతో పెనుగులాడెను. ఇట్లొక గంటకాలము జరిగినపిదప రేకడుఅనువాడు తనగొడ్డలికావుతో పులినివెనుకనుండి మోదుచుండెను దానితో పులిమిక్కిలికోపముతో లింగనినిసంజాతో కొమ్ములపైకుమ్మెను ఆతతోనిలువక రేకనిపైబడెను. పడిపోయినలింగడు తనగొడ్డలి అందుకొనిపులిని కొట్టుచుండ పులిభరింపలేక పారిపోయెను.అంతట వారిరువురు ఇండ్లకుచేరిరి. వారిగాయములు రక్తసిక్తములగుభయంకరాకారములుచూచి అందరును వారు బ్రతుకరనిభావించిరి.కాని వాండ్ల తల్లిదండ్రులు కట్టినమందులు చేసినఉపచారములవల్ల వారుక్రమముగకోలుకొని ఇపుడుమరల బలవంతులైయున్నారు.

—

నూతనగ్రంథాలయ స్థాపన

(ఉ- వి-)

వృషకార్తీకబహుల మంజూలనగరు బాహాళిమావల అధరముచే మ॥ రా॥ మంత్రిప్రగడ రాజగోపాల్ రావుగారి యాజమాన్యమున "విజ్ఞాన నికేతనము" అను పేరుతోనొక గ్రంథాలయము స్థాపింపబడి యీక్రిందివిధముగా పాలకవర్గమెన్నుకోబడెను,

అధ్యక్షుడు:- మ॥ రా॥ గంటా శ్రీరామచంద్రారెడ్డిపటేలుగారు, ఉపాధ్యక్షుడు మ॥ రా॥ కోయెపల్లి వెంకటరామారావుపటేలుగారు- కార్యదర్శి- మ॥ రా॥ టి- సీతారామరెడ్డిపటేలుగారు సహాయకార్యదర్శి మ॥ రా॥ చెన్నూరువెంకటరామారావుపటేలుగారు పుస్తకపాలకుడు గార్పరాజా జడికంటి వెంకటరామారావుగారు ఇంకేగాక మరికొందరుప్రముఖులును కార్యనిర్వాహకవర్గముందు చేర్చుకొనబడిరి.

—

శిరంనరశింహంగారి వైశ్యవసతిభవనము-ఖమ్మం

స్థానికవర్తకులలో పేర్గాంచినవారలలో నొకరగు శ్రీ శిరంనరసింహంగారు ఒకవసతిభవనమును సుమారు యిరువదివేలకుపైగా వెచ్చించి యీపుర మందుకట్టించియున్నారు. ఈభవనము ఆధునికపద్ధతులపై,చక్కని వెలుతురుగాలిభవనముయొక్క ప్రతిమూలయందునువచ్చు పనుపాయములతో జనులఆకర్షణీయముగా నిర్మింపబడియున్నది.పురమందుగలయితరసత్రములవలె కేవలము యిది ప్రత్యేకముగా బాటసారులవిడిదికొరకై మాత్రమే ఏర్పాటుచేయబడినది. యితరసత్రములలో నియమితమగు భోజనసదుపాయములుగలవుకాని వసతి సరిగాలేదు. అట్టిలోపములను, ముఖ్యముగాప్రయాణీకులు పడుచున్న శ్రమలనుగ్రహించిగాబోలు శ్రీనరసింహంగారు యీమహత్కార్యమునకు పూనుకొనికృతార్థులయిరి.

ఇటీవలనే దీనిప్రారంభోత్సవముజరుపబడినది. ఆసమయమునజరుపబడిన సమావేశమునకు శ్రీ వేమునంటి రామకిష్టారావుపటేలుగారు అధ్యక్షతవహించిరి. బెజవాడవాస్తవ్యులును "భారతీయవైశ్య పత్రిక" సంపాదకులునుఆగు శ్రీ అన్నవరపు సుబ్బారావుగుప్తగారు శ్రీనరసింహంగారికొక సన్మానపత్రమును సమర్పించుచూ యీభవనముప్రస్తుతము వసతిభవనము అని పిలువబడుచున్నను శ్రీనరసింహంగారుదీనిని విద్యార్థివసతి భవనముగా మార్చవలెననియుదానితో ప్రపంచమునకునిజమైనసేవచేసినవారగుదురనియు, వారిధర్మముసక్రమమైనఫలితమును ఆసాదించెదుననియును వారికి హితవునొసంగిరి.

ఈసందర్భమునసే బెజవాడ వాస్తవ్యులును, గర్మవిస్తారకష్టులునుఅగు తూనుగుంట్లరామస్వామి బి-ఏ గారును స్థానికవర్తకసంఘాధ్యక్షులగు శ్రీ అకులపూర్ణానందంగారు తమఅమూల్యాభిప్రాయములనొసంగిరి

శ్రీనరసింహంగారు యీసందర్భమునస్థానిక ఆంధ్రబాలికాపాఠశాలకును, భారతీయవైశ్య దక్షిణవైశ్యపత్రికలు విరాళములనొసంగిరి. శ్రీ నరసింహంగారులోగా తమపుత్రులు గీ॥ శే॥ రాఘాకృష్ణగారిపేర శ్రీవిజ్ఞానకేతనమున రాధాకృష్ణ గ్రంథాలయముగ్రంథాలయభాగమును పెద్ద ద్రవ్యమువెచ్చించి సమర్పించియుండిరి ఈనూతన భవనమునందు ముందుముందు పైకట్టడము పూర్తియైనతర్వాతకొంతభాగము శ్రీవిజ్ఞానకేతన గ్రంథాలయమునకు ఆశ్రయమొసంగనుద్దేశించినట్లు తెలియుచున్నది. ఇట్టిమహనీయుల ఉదారబుద్ధివలననే ప్రపంచజ్ఞానాభివృద్ధివిశాలదగలదు. సౌభాగ్యము లనొందగలరు.

ఈసందర్భమున అన్నప్రదానము అన్నిమతములవారికి ప్రత్యేకదినములయందువిడివిగా అన్నప్రదానము చేయబడెను.

ఇట్లు,
యల్లాప్రగడ కృష్ణమూర్తి.

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర మార్గశిర బ॥ ౧
గురువారము

సంధిస్నేహ సమాహ్వానము

మ. ఘ. వ. నిజాము ప్రభువుగారు ౧౫ దైనాటి పత్రికలలో "సంధిస్నేహసమాహ్వానము" అను మకుటములో క్రిందటి పార్శ్వభాగములలో ఒక అనధికారలేఖను ప్రకటింపజేసినది. స్థానికులందరు గౌరవభక్తులతో చదువుకొనియేయున్నారు. మన పూజ్యప్రభువుగారీవిధముగా తమ ప్రజలను ప్రేమించుచున్నారో ఆవిధముగా ప్రజలును వారిని భక్తిపూర్వకముగా ప్రేమించుచున్నారనుటలో ఏమాత్రమును సందేహములేదు. మ.ఘ.వ. ప్రభువుగారియెడ రాష్ట్రములోని ప్రజలందరును అచంచల భక్తివిశ్వాసములను పదేపదే ప్రతిసభలో అవకాశ మేర్పడినప్పుడంతయు ముక్తకంఠముగా వెల్లడించియున్నారు. మన అత్యంతగౌరవనీయులగు ఏలికలేది ఆజ్ఞాపింతురో ప్రజలును దానిని శిరసావహించి ఆచరించుటకు సంసిద్ధులై యుండునట్టివారు.

ప్రకృతాంశమును మనము మొదలు బాగా గ్రహించుకొనవలెను. పూజ్యపాదులగారు సెలవిచ్చిన వాక్యాలలోని ప్రత్యక్షరమునకు విలువకలదు. వారు రాజ్యాంగవేత్తలలో సిద్ధహస్తులని ప్రఖ్యాతిగాంచినట్టివారు. కావున వారివాక్యాలను అస్పష్టముగా చదువుకొనుటకాని అస్పష్టముగా అర్థముచేసుకొనుటకాని తగనిపని. అందుచేత పాఠకులు మరొకమారు శ్రీవారు సెలవిచ్చినవాక్యాలను చదువుకోవలెను. శ్రీవారు సెలవిచ్చినవాక్యాలలోని ముఖ్యార్థమొక్కటి కలదు. అదేమనగా- రాష్ట్రములోని వివిధ జాతులవారును మతములవారును ప్రాపంచిక విషయములలో పరస్పరాభిప్రాయములను తెలుసుకొని ఏకీభావమునుపొంది సమాధానపడవలెను. ఇది శ్రీవారి పైసందేశములోని ముఖ్యాతిముఖ్యాంశము.

ఇంచుమించు ఐదారు సంవత్సరముల నుండి హైద్రాబాదురాష్ట్రములో హిందూ ముస్లిం కలహాలు చెలరేగి రాష్ట్ర చరిత్రను కళంకితముగా చేసి యున్నవి మ.ఘ.వ. ప్రభువుగారు చాలా ఏండ్లకు ముందే ప్రజాక్షేమమే తమ మతమనిసెలవిచ్చియుండిరి. వారి భావములను ఎరిగియు హిందూముస్లిములేల అట్టి ఘోరకార్యము నొనరించిరి హైద్రాబాదులో రెండుమారులు భయంకర కలహాటం జరిగెను. బిదరులో హిందూస్థాన షోందేందును కనివినని అగ్నికాండ జరిగెను. నాందేడులో భయంకర హత్యాకాండజరిగెను. ఇక చిల్లర ఘట్టాలెన్నైనను సంభవించెను దీనిని గమనించియే మ.ఘ.వ. వారు సంధిస్నేహములను పాటించుడని మరొకమారు తమ ప్రేమసందేశమును ప్రకాశమానము చేసినారు శ్రీవారి వాక్యాలు కేవలము హిందూ ముస్లిములకే వర్తించవు. "రాష్ట్రములోని వివిధజాతులకును మతము కును" వర్తించుచున్నవి. శ్రీవారి యీ ఆజ్ఞను నిజముగా హృదయపూర్వకముగా పాలింపదలచినచో కేవలము ప్రజలేకాక, కేవలము హిందూ ముస్లిములేకాక అన్నిమతములవారును ప్రజలును అధికారులును, అందరును సమానముగా తమ బాధ్యతను గమనించి ఆచరించ వలసియుండును ముఖ్యముగా అధికారులు చాలా మక్కువతో, చతురతతో, నిష్పాక్షికముతో, దక్షతతో శ్రీవారి ఆజ్ఞను పరిపాలించినచో ప్రజలు స్వాభావికముగనే వారికి బద్ధులైయుందురు. ఇదొకమార్గము.

మరి రెండవ మార్గమేమనగా మతపాక్షికదృష్టితో నడుపబడు సంస్థలన్నిటిని తత్క్షణమే రాష్ట్రమునందెందును లేకుండునట్లుగా తుడిచివేయించ వలెను. ఇట్టి సంస్థలెంతవరకుండునో అంతవరకు మ.ఘ.వ. వారి ఆజ్ఞలకు ప్రతిబంధకములు జరుగుచునేయుండునని అభిప్రాయమిచ్చుటకు సాహసించు చున్నాము. ఈ మతపక్షపాతముతో సంస్థలలో నాయకులమని బయలుదేరువారు మేము «అఖాలము (యజమానులము)ఇతరులు «గులాములు" అని చెప్పినను నేటివరకు అట్టి వాక్యాలను "మేము ఒప్పుకోలేదు అవి చాలా తప్పుమాటలు" అని ఒక్కనాయకుడుకాని ఒక పరివారవర్గములోనివాడుకాని వ్యక్తపరిచినట్లు మేముమాత్రము వినలేదు చూడలేదు. "అనల్ మలిక్" సిద్ధాంతము పూర్తిగా నశించలేదు. ఏసంస్థలోహిందూముస్లిం క్రైస్తవ పారసీకులు ధారాళముగా చేరుటకు అవకాశములేదో ఆసంస్థలు మతపాక్షికసంస్థలనిపించుకొనును. మతబోధకుమాత్రమే ఏర్పడిన సంస్థలును, భాషాభివృద్ధికై ఏర్పడిన సంస్థలును ఇందుచేరవు కాని దేశమందలి ఆర్థిక రాజకీయ సామాజిక సమస్యలలో గాఢముగా జోక్యము కలిగించుకొను సంస్థలు ఎంతవరకు మతదృష్టితో నడిపింపబడుచుండునో అంతవరకు ఐకమత్యమునకు భంగము కలుగుచునే యుండును.

విషయమిట్లుండగా కొందరు ముస్లిం నాయకులు మ.ఘ.వ ప్రభువువారి సూచనలో రాజకీయసమస్యా పరిష్కారభావమున్నదని అందుపై తమ తమ భావములను ప్రకటించియున్నారు. శ్రీవారి సూచనలో రాజకీయములను గురించిన భావన కానరాదు. అది న్యాయమే. ఎందుకనగా రాజకీయసంబంధమగు అధికారాలనిచ్చువారు శ్రీవారును శ్రీవారి ప్రభుత్వమునునై యున్నది. దానికిని హిందూముస్లింస్నేహసంధులకును సంబంధము కానరాదు రాష్ట్రములో హిందూప్రజా బాహుళ్యమునకు ముస్లింప్రజా బాహుళ్యమునకు స్నేహసంధులు గాగా వర్తించ నట్టివి వి. మతో ద్రిక్తులైన కొందరు నాయకులు హిందూముస్లిములలోని ఉభయవర్గాలలో ఉన్నారు. వారు ప్రజలకు అప్పుడప్పుడు వెర్రిపట్టించి వారిచే విచ్చిచేష్టలను చేయించునట్టి అదృశ్యకార్యకులుగా పరిణమించుచున్నారు. అట్టి నాయకులు తమ భావాలను మార్చుకొనవలెననియే శ్రీవారిసూచనయని మేముఅర్థము చేసుకొనుచున్నాము.

ఇక నాయకత్వమును గురించి ఒక మాట ముస్లిములలో ఏకైక నాయకుడు నవాబు బహద్దరుయారుజంగు బహద్దరుగారు ఉన్నారనుట ఒప్పుకోదగిన అంశము. ఆవిధముగా హిందువులలో ఏకైకనాయకుడు ఎవరని నిర్ణయించుటకు వీలులేదు. హిందువులలో భిన్న భిన్నకులస్థులు భిన్నభిన్న అభిప్రాయాలవారున్నారు. ఒకరినొకరు మెచ్చరు. ఒకరి దృక్పథముతో ఇంకొకరిది భిన్నించినది. కావున హిందువులలో ఒక నాయకుడుకాని ఏకాభిప్రాయముపై నిలబడు పలువురునాయకులుగాని లేరని చెప్పవచ్చును. ఒక ఆంగ్లకవి ఒక కథను వ్రాసియుండెను. ఆకథ జ్ఞాపకమునకు వచ్చుచున్నది. అదేమనగా,

ఒక రాజు నిరంతరము విచారసాగర మగ్నుడై యుండెను. అతనికి నిశ్చింత శాంతిఅనునది లేకుండెను. ఎందరో వైద్యులు చికిత్సచేసి నిష్ఫలులైరి. తుదకొక ప్రాజ్ఞుడిట్లుచెప్పెను. సదానందుడైన వ్యక్తియొక్క కవచమును తెచ్చి రాజుగారికి తొడిగించితే ఈజాడ్యము నయమగును. వెంటనే రౌతులు నలుదిక్కులు ఆ కవచాన్వేషణానికి పరుగిడిరి. అన్ని దిక్కులనుండియు మాకు నిరాశ నందములేను, మాకులేదు, అను ధ్వనులే బయలుదేరెను. తుదకొక యడవిలో ఒక చెట్టుక్రింద ఒక బికారివాడు వెల్లకిలపండుకొని పలపాటలు పాడుచు మహదానందములో మగ్నుడై యున్నవాడు కొందరు రౌతులకు కనబడెను. దొరికెనురా కావలసినవాడుఅని వారు వానిని సమీపించి ఏమోయ్.! నీవు సదానందుడవుగా కనుపించుచున్నావని వారు ప్రశ్నించిరి. «అవును నేను నిజముగా సదానందుడనే" అని వాడు వారి దిక్కు చూడనైనాచూడక ప్రత్యుత్తరమిచ్చెను. «అట్లైతేనీకోటు (కవచము) మాకు కావలెను" అనివారడిగిరి. «నా వద్ద అదిలేదు. అదుండే ఇంత ఆనందమెందులకు ?" అని సదానందుడు పలికెను" అట్లే యున్నది, మాహిందువుల నాయకత్వము. నాయకులు పలువురు దొరకవచ్చును. వారిలో సమానానందకారియగు ఐకమత్య కవచముమాత్రమెవ్వరివద్దనులేదు. హిందువులలో అవకాశములభించకరో ఐకమత్యములేకరో, పరస్పర సహకరాహిత్యముచేతనో, ఎందుచేతనో ఏకైకనాయకుడు లభించని కారణములేవో వాటిని చర్చించుటకిది అవసరముకాదు. ఏదిఎట్లున్నను హిందువులలో అట్టినాయకత్వమును సమకూర్చుటకు ముస్లిములుకూడా తోడ్పడితే సమాధానమునకు తొందరగా అవకాశమేర్పడును. అయితే అంతవరకును హిందువులూరకనే యుండవలసినదేనా అనినచో అట్లుమేము చెప్పము. తమ న్యాయమైన హక్కులను సంపాదించుకొనుటలో చేయవలసిన ప్రయత్నమంతయు చేయవలెను. అప్పటికిని

«యత్నే కృతే యది న సిద్ధ్యతి
కోఽత్ర దోషః?"

హైద్రాబాదులోని టాకీలు చూచేవారిసంఖ్య ప్రతిటికెట్టుపైన అణాయొక్క — యుద్ధసహాయనికి వసూలుచేయుసమస్య ఆలోచనలో ఉన్నదని వినవచ్చుచున్నది.

స్థానికవార్తలు

మాజీ షివర్ బర్మాలను ఇంగ్లీషుటాకీపైన హైదరాబాదుప్రభుత్వంవారు అంక్షపెట్టియుండిరి ఇప్పుడు దానిని తొలగించినారు

... ...

బాగెఆమాలో కోర్పరేషన్ యొక్కయు, వండ్లరాక్యాయు ప్రదర్శనము ౧౫-౧౬-౧౭-తారీకులలో జరుగును.

... ...

౫-డిసెంబరు నాడు హైద్రాబాదు శ్రీలయుద్ధ సహాయకేంద్రమును అంతరూపోయిచూడవచ్చును పురుషులు ప్రొద్దున ౯-౧౦ నుండి స్త్రీలు సాయంత్రము ౪-౫-౩౦ చూడవచ్చును.

... ...

హైద్రాబాదురాజకీయనిర్బంధితులను వదలిపెట్టవలెనని హైద్రాబాదుహిందూనాయకులుకొందరు మహామార్ధ్యులకు కోరియున్నారు

... ...

బొంబాయివిద్యాపీఠ వైస్ ఛాన్సలర్ మసాని గారు హైద్రాబాదుకువచ్చినారు ఇచ్చుట కొంపబడిన విశ్వ గ్రంథాలయాన్ని చూచుచున్నారు ఉస్మానియావిద్యాపీఠపుకార్యకర్తలవారిను చాలా మెచ్చుకున్నారు

... ...

దక్కన్ క్రానికలులో ఈక్రిందివార్త కలదు- ఔరంగాబాదుజిల్లాలోనికింతూరుతాలూకాలోని పాలావలను గ్రామములో ఒక రోహిలా ఒక కన్నడీఇంటిలోనూరి వాని భార్యను పట్టుకొని గుంజులాడినాడు అయింటిలోని స్త్రీలు అబలబ కొట్టుకొనగా ఇరుగుపొరుగువారుగుమిగూడి అదు వాన్ని పట్టుకొని పోలీసువారికప్పగించినారు.ఈ రోహిలాను మరియొక కన్నడీలను బొంటూరికిలీసుకొనిపోవుచుండగా రోహిలాఒకకన్నడీనిపొడిచిచంపి తనకు పారిపోవుటకు యత్నించెను పోలీసువారువాన్ని మరలపట్టుకొన్నారు వానివిచారణ బొంటూరుకోర్టులో జరుగుచున్నది-

... ...

అఖిలభారత తెలుగు సమ్మేళనమువారి మహాసభ రెండవ్వా-స్థాయిసంఘ సమావేశం ౨౩-౨౪ తేదీలలో సమావేశము కాగలదు హైదరాబాదు నుండికొందరుసభ్యులుపోవుటకు సిద్ధపడుచున్నారు

... ...

రాజాధర్మకరణ్ బహద్దరు నిర్మాణ శాఖామంత్రిగారి పర్యటనక్రమము ౨౬-౧౧-దైనాడు పెద్దపల్లికి ౧-డిసెంబరు నాడు మంథెని- అటనుండి గోమునిపల్లికి మంథెనిచెరువుపరీక్ష,పాగాకుకార్యాలయ పరీక్ష కైరా. ౨-డిసెంబరు జగన్నాథ చెరువుబొండపటపైరాదు ౩-డిసెంబరు నాడు కన్నెపల్లికి ౪-డిసెంబరు ఖాజీపేటనుండి వాపసు

... ...

ఖుర్షీదాహ్ పాయిగావారగు నవాబు ఏ హిమాయత్ నవాబుజంగు గారి విద్యాప్రచారణకు మీర్ ఉరాబలీఖాన్ అను సర్వేలోభాగములో పిన్ననుపొందిన ఉద్యోగి ధర్మాసుద్వారా నియుక్తులైనారు

... ...

గద్వాలసంస్థానములో శ్రీమంతు మహారాణీగారు ఒకజనరల్ హాస్పిటలు ఒక ప్రసవాలయమును కట్టించినారు గ్రామజనులకొరకుగాను హోమియోపతికు వైద్యానికిగాను ఏటేట ౯౦౦ రూ॥ ఇచ్చుచున్నారు, మూడుపెద్దగ్రామాలలో వైద్యశాలలను స్థాపించినారు ౩౬,౦౦౦ మందికి హోమియోపతిమందులిచ్చి చాలా సహాయపడినారు-అని ఒకవార్త ఉర్దూపత్రికలలో ప్రకటింపబడినది

.. ..

లాలాగూడా రైల్వేలో ఒక కూలివానివిషయమై ఫోర్మనుస్వతంత్రించి వ్యతిరేకనిర్ణయముచేసినాడనిచెప్పి ఒకశాఖలోని పనివారందరును సమ్మెకట్టినని మూసుకొనిరి-అందుపై రైల్వే పక్షపాపుఅధికారులు వారు సమ్మెకట్టినకాలానికి జీతములో పట్టుకోబడునని యును వారుమొదటపనిలోచేరి తర్వాత తమతమ యిబ్బందులేమో తెల్పుకొనిన విచారింతుమనియు తెలిపిరి- కాని పనివారువినక తమ మొరను న్యాయముగా మొదట విని తీర్పుచెప్పేవరకు పనిలో చేరమని సమ్మెను వదలకపోయిరి ఇదిగడిచె పెంబరు నాటివిషయము-ఇంకను సమ్మె వదలలేదు

సుభాష్‌బోస్‌గారి స్థానాని క్రొత్తఎన్నిక

కేంద్రశాసనసభ మెంబరుకాయను అసెంబ్లీలో సుభాషుచంద్రబోసు గారొక సభ్యులు వారింతవరకు కనపడనందున వారిపేర్నకొత్త దక్కా-ప్రాంతీయులు ౧౯౪౨ ఫిబ్రవరి ౧౫-వతేదిలోగా అహోటికి మరొకరిన్నెన్నుకొనుటకై కోరబడినారు.

సర్వాంగీకారమైన సిద్ధాంతము

మ. ఘ. వ. నిజాంగారిలేఖ

మ-ఘ-వ- నిజాంగారు స్థానికఉర్దూపత్రికలలో పార్శ్వలోను ఉర్దూలోను ఈక్రిందివిధముగా తమసొంత అభిప్రాయమును వెల్లడించియున్నారు

"ఎవ్వరి హృదయములో గర్వముండునో, ఎవ్వరి దృష్టిలో స్వలాభాపేక్షయుండునో, ఎవరుతమ జీవితమును కాముకోపములలో గడుపుచుందురో, తేక ఎవ్వరినిస్వార్థయము మానవసేవా గుణము చేకూర్చుకొనరో ఎవరుభూతదయారక్షణమునుండి విముఖులైయుందురో, అట్టివారు తమ ఉద్దేశములలో విజయమును ఎన్నటికిని పొందరు! పొందరు!! మరియు తామ ప్రజలసేవకు అర్హులైనట్లు నిరూపించుకొనజాలరు- అనిశ్చయములలో వారుకృతార్థులుకాకపోవుటకు కారణమేమనగా ఒకదిక్కు-వారికి మతములోను మతవిశ్వాసములోను అభీష్టసిద్ధిపొందుటకు ధైర్యసాహసములు తక్కువైయున్నవి- ఈకారణాలలో ఇట్టివ్యక్తులు సత్యసంధత ఎట్టిదన్నదను సంగతిఎరుగనివారై యున్నారు తత్ఫలితముగావారు చీకటిలో ఉద్దిష్టగమ్యస్థానమను వెదకుటలో దిగ్భ్రమచెందినవారగుట తప్ప మరేమిఫలితార్థమును పొందగలరు? ఎంతవరకైతే ఖిజర్ (ముసల్మానుల ప్రవక్తలలో ఒకరు) మార్గదర్శకత్వమునుకోరురో అంతవరకు అమృతమును లభించ నేరదను సంగతి ప్రసిద్ధమైనది. సముద్రముయొక్క అడుగునఉన్న అగాధములో మాయబడియున్న రాజమౌక్తికము మనక్కలు కొట్టువారు తనసామర్థ్యమును చూపనంతవరకు లభించ నేరదు- కష్టపడనిది అన్నమును ద్దకూడా నోటిదాక పోనేరదు-

సారాంశమేమనగా మనుష్యుడు కనులో సుగుణములను సృష్టించుకొన్నతర్వాత ప్రజ్ఞావంతుల పంక్తిలోనూర్చుండుటకు అధికారముకలుగును- అంతవరకు కారణాంతరని వాదను న్యాయపరుల అద్ద తెలివి పరులద్ద విలువలేని చైనట్లుగా నుండును.

"ఆ! ఆ!! ఎంతటిసౌవర్ణ సిద్ధాంతము!!"

సంధి స్నేహ సమాహ్వానం

ప్రముఖుల అభిప్రాయాలు

మ ఘ వ నిజాంగారు వ్రాసిన పైవిషయమును గురించి కొందరు నాయకులు తమఅభిప్రాయాలను ప్రకటించినారు-అందు నవాబు బహద్దరుయార్జంగుగారి అభిప్రాయమిదివరకే ప్రకటితమయినను వారు తాము వ్రాసినదానిలో ఒకచిన్న సవరణను చేసినారు-తమతో మాట్లాడు హిందూనాయకులు "అందరిఅంగీకారమును" పొందినవారుగాఉండవలెను అని తెలిపినారు

మీర్ అక్బరలీఖాన్ బ్యారిష్టరుగారు ఒకపత్రికాప్రకటన యిట్లుచేసినారు- నవాబహద్దరుయార్జంగుబహద్దరుగారితో హిందువులపక్షానమాట్లాడుటకుగాను ఆంధ్రమహాసభ కర్ణాటకమహాసభలును హిందూప్రజామండలియు, మహారాష్ట్ర పరిషత్తును ఆర్యసమాజమువారును, కాయస్థసంఘమువారును హైద్రాబాదు ప్రజావిద్యాసభయు మరియిట్టిసంఘములు ప్రతినిధులవిషయములో సంతృప్తిపడవలెను. రాజకీయములలో వారు చేయవలసినవన్నియుచేసుకొని నవాబహద్దరుయార్జంగుబహద్దరుగారితో మాట్లాడుటకు ఉద్యమించవలెను-మైరావాలు గారును వైద్యాగారును యం.నరసింగరావుగారును తరావుగారును సమాధానసంబంధముగా యోచించుటకు ప్రయత్నించువారు కాని బాధ్యతా యుతపక్షముల సమస్య అడ్డముగచ్చుచుండెను- ఇప్పుడుపరిస్థితులు మారినవి-హిందువులు దానిని వదలుకొనవలెను.

యం.నరసింగరావుగారు రయ్యతుపత్రికాసంపాదకులు ఒకప్రతినిధితో చెప్పినారు "మ. ఘ.వ-ప్రభువుగారిఫర్మాను చాలా ఉత్తేజకరముగా ఉన్నది-అదిదేశప్రజలకు నీతినిబోధించు విధిగా ఉన్నది-దీనిని దృష్టిలోనుంచుకొని రాష్ట్రములోని వివిధాభిప్రాయాలుకలవర్గాలవారు తమపూర్వపుసంకుచితాభిప్రాయాలను వదలుకొని ఏదైన ఒక నిర్ణయమునకు రాగలరని తలచుచున్నాము-అవిధంగాచేసినరాష్ట్రమునకు రాష్ట్రప్రజలకు గొప్పసేవచేసినవారగుదురు"

కాంగ్రెసు విజయము

మధ్యరాష్ట్రములో ఆనీగారు వైపాయి కౌన్సిలు మెంబరైనందువల్ల అక్కడినుండి కేంద్రశాసనసభప్రతినిధిగా ఇప్పుడు కాంగ్రెసు సభ్యుడు ఎన్నుకొనబడినాడు.

అనావృష్టి బాధలు

ప్రభుత్వాధికారులకు సూర్యాపేట తాలూకా రైతుల మొఱలు

నల్లగొండజిల్లాలోని సూర్యాపేట తాలూకా ఆంధ్రజనసంఘపు అధ్యక్షులుగారిట్లు తెలిపినారు —

మా సూర్యాపేటతాలూకాలో మృగశిరకార్తిలో సాధారణముగా వర్షములుపడుటచే రైతులు ప్రవాసస్థులు విత్తనములుచేసిరి పుబ్బకార్తివరకు వర్షములు ఏమాత్రముపడనందున పైరులు పూర్తిగా ఎండిపోయి, కొన్నిస్థలములలో ఆదే భూమినిమరలదున్ని రబ్బీధనలు విత్తనములుచేసినారు- పెసర,నువ్వు, మొదలగుపంటలు కూడా క్షీణించినవి-చేయుటకు, కాలానుకూలముగా వర్షములుపడనందున సగముకంటెభూమిపాడైపోయినది-ఈతాలూకాలో మొత్తముమీద ప్రవాసపంటఎండిపోగా మిగిలినది రూపాయి ౧-౪ ౦/౨ పంటకూడా ఫలించలేదు-అదిమొదలుకు పుబ్బకార్తివరకు మొత్తము తాలూకాలో ఏగ్రామము చెర్వులోనికిని నీరురాలేదు- మోటబావులక్రింద అతిస్వల్పముగా సేద్యముచేయబడినది- బావులలోనీరుదొరకక చాలాభాగము ఎండిపోయినది తాలూకా కొన్నిభాగములలో పశువులకు రోగములుసంభవించి అధికముగామరణించినవి-పశువులులేనిబీదరైతులు, కూలీలనుపెట్టి మోటలులాగించి నీరుపారించవలసినదురవస్థకూడా ఎర్పడినది-పునాస, అదిపంటలు పోగొట్టుకొనిన మాతాలూకారైతులు పుబ్బకార్తిలోపడినవర్షములకు రబ్బీపంట కొన్నవిస్తారముగా వందలకొలది ఎకరములు సేద్యముచేసినారు- విత్తనముచేసిననాటినుండి నేటివరకు వర్షములు ఏమాత్రము పడకపోవుటచే కొన్నఎండిపోవుచున్నది- పుబ్బకార్తిలో వచ్చిన చెర్వులలోనినీరు ఎండచేయెగిరిపోయినది- కొంచముగానీరున్న చెర్వులలో ఇంకనుతైబంది అములుజరుపబడకపోవుటచే నిరర్థకమగుచున్నది-పశువులకుఏమాత్రము పచ్చికదొరకుటలేదు- కొన్నిగ్రామాలలో అముదపుచేలలో పురుగుపడి పంటలను నశింపజేయుచున్నది- తమ,పునాస, అది ప టల పరిస్థితులను దయామయులగు ప్రభుత్వమువారికి తెల్పుకొనుచు, ఇప్పటివరకు మా సూర్యాపేట ౧౫గ్రామములనుండి మహాజర్లను తహశ్శీలు,జిలా మాల్గుజారీశాఖలకు వందలకొలది సంతకములతో పంపించినారు-ఇంకను ఆనేక గ్రామములను డి మహాజర్లుపంపు ఏర్పాట్లు జరుగుచున్నవి

...

ఇల్లెందుతాలూకా రైతుల మొఱకు జవాబు

(ఇ—బి) ౨౫

ఈతాలూకాలో వర్షాకాల మారంభమైనప్పటినుంచిచెప్పుకోదగినవర్షమొకటి పడలేదు కొద్ది వర్షాలకు ప్రవాసపయిరులువేసి అదిపంటకునీరు పోసినారు సకాలమందువర్షములేనందున పోసిన నారును గొడ్లకుమేపినారు ప్రవాసపయిరు జొన్న సనగ నువ్వుకొద్దిగాఫలించి మిగతాపయిరు గలున కించినవి అదిపంట తరుణముదాటినతరువాత పద్ద ఒకవర్షముతు పశువులకుమానవులకునీటియిబ్బందితొలగినది-అప్పటినుంచి యింతవరకును వర్షములేదు దీనివలన రబ్బీపంటఫలించుటకు ఏమాత్రము లేదు యిందువలనకర్షకులేగాక కార్మికులు ఈసంవత్సరం ప్రారంభమైనప్పటినుంచి ఆకలిమంటచే బాధపడుచున్నారు

ఇప్పుడునూ చేనాకు గారు యీతాలూకాకు రాగా రయితులపు నాంరకములు మాఫీచేయింపించవలసినదనియు జీవనాధారము చూపించవలసినదనియు స్వయముగాపైవారికి విన్నవించుకొనగా మాఫీలుయిప్పబడవనియు కొత్తగూడెము బొగ్గగనులలో కూలిచేసుకొని జీవించవలసినదనియు శెలవిచ్చిరి

...

లింగంపేటపట్టీ రైతుల అవసరము

మెదకుజిల్లా యెల్లారెడ్డి తాలూకాలో అబీ పంటలు చాలతక్కువపండినవి రబ్బీ అసలేదు- ఇప్రుడుపట్టీలో నాగారం మత్తడికి మరమ్మతు చేయించిన చాలాభూములకు నీటిపారుదలగల్గి ఇపుడుచాలమందికి కూలిపనులుదిక్కుటయేగాక, ముందుకు ప్రభుత్వమువారికి దీనిమూలముగా మూడునాలుగులక్షల రూపాయిల ఆదాయము ఉండగలదని ఒకవిలేఖరి వ్రాసినాడు

నల్లగొండజిల్లా అర్వల్ తాలూకాదారుగారిక్కడి గాను రైతులు తమకు పంటలుపండక నష్టమైనందున ప్రవాసపంటపన్నులో సగము మాఫీని (పరిహారమును) అబీపన్ను సగముపరిహారము బావిక్రింది భూమిపన్నులో పూర్తి పరిహారమును ఇప్పించవలసినదని ప్రార్థించుచు ఒకమహాజరును పంపుకొన్నారు.

పెరకకొండవరం పట్టీ రైతుల అవస్థలు

(స్వవి) ౨౭

పెరకకొండవరం పట్టీలో ప్రవాసపైరులగు సజ్జలు,జొన్నలు, వేరుసెనగ, పెసలు, నువ్వులు, కందులుమున్నగునవి ఫలించలేదు

బావులలో పూడికలుతీయించబడి వాడుకలో కేబడుచున్నవి ఎన్నియోబావులు అక్కడక్కడ రాకుండానున్నవి ఇట్టి బావులక్రింద చేయబడిన కొద్దిసేద్యమువల్ల కొన్నికొన్ని గ్రామాలలో కలాలు అంతకన్నతక్కువ ఫలించినవి కొన్నికొన్నిగ్రామాలలో, ఉదాహరణముగా పెర్కకొండవరములో వేయబడినటి నారు యెండిపోవుటచే పశువులకు మేయనైనది చాలాభూములు పడావయున్నవి

ఆతెలక్రితము కొద్దివర్షములుపడుటచే ప్రజలు పచ్చజొన్నలు, పత్తిమున్నగువాటిని వేసియుండిరి తాని తరువరిమళ్లీఅనావృష్టివలనఅవియెండినవి

ప్రతి గ్రామమునందును ౧౦అణాలకుపైగా భూభాగము గ్రామాధికారులయొక్కయు దేశపాండ్యా దేశ్ముఖ్, కరణములయొక్కయు అధీనములోనుండుటచే మిగతప్రజలు కౌలుపైన ఆధారపడి తమఅట్టి ప్రజలు కవులుభారమునుంచి ఎట్లువిముక్తిపొందగలమోయనితల్లడిల్లుచున్నారు

ఇంతవరకును పశువులకుగడ్డి సరిగాలభించకుండుటచే దుర్బలము లైపోయినవి - ఒకకొండవరములోనే ౨౦౦కుపైగా పశువులు చనిపోయినట్లు సంఖ్యతేలినది-ఇట్లుపచ్చికబయిళ్లులేనట్టి గ్రామములందలి పశువులసంఖ్యయెంతవరకువచ్చినదో తెలియకున్నది కొన్నిగ్రామాలందు పశువులు బల్లైములు గజ్జిరోగివ్యాప్తిచే మిగులహీనదశకువచ్చుచు పశువైద్యాలయమువారును దొరా డాక్టరులును సంవత్సరమునకొకసారిఅయినను వచ్చుటట్లుండ

అవసరసమయములందుకూడా సహాయమానుభూతిమాత్రమే అరుదు

అధికసంఖ్యాకులగు ప్రజలు ఇతరదేశములకు వెళ్లిపోయిరి-ఇకయున్న వారికతి దుర్భరముగాయున్నది-కూలీవారి సహాయార్థమై ఒకగ్రామమును చివరొకగ్రామము ధాన్యముగైకొనిపోకూడదనిప్రభుత్వమువారుకఠినముగాశాసించినను వ్యతిరిక్తముగ లారీలకులారీ ఎగుమతిచేయుచుండుటజరుగుచున్నవి

భవిష్యతునుపట్టి సాహుకారులు అప్పులిచ్చుటమానుకున్నారు ఇక పూర్వపుఅప్పులే తీరిరాకుండ ముందువారుఇవ్వగలరను ఆశ యెంతవరకు నిజమౌనోచూడు?

విషాదము

(ఓ.వి) కరీమాబాదు (వరంగల్లుజిల్లా), ౨౫

మాగ్రామములో వంచనగిరి కొమురయ్యగారు యీరోజు మరణించినారు- వీరుచిన్ననాటినుండి కాపుకులము సేవచేసినవారు-కరీమాబాద కాపుకులములోపెద్దలు- కులములోయుండే దురాచారములామాన్పించినారు వారికి పుత్రులులేరు అందువల్ల అన్నకొమారుడైన కనకయ్యగారు కర్మచేసినారు, యీకాపుకులములో చచ్చినరోజు కల్లుపారగ్రాగేఅలవాటుయుండెను-పై కనకయ్యగారు కరీమాబాద మద్యపాననిరోధకసంఘసభ్యులు-అందువల్ల త్రాగుడుమాన్పించి యీరోజునుంచి కాపుకులములో శుభాశుభకార్యములయందు మత్తును వాడుటబందుచేసి అందువల్ల యీగ్రామ మద్యపాననిరోధకసంఘమువారుసభచేసి వారిఆత్మకు శాంతికలుగునటుల ప్రార్థించిరి

హైదరాబాదు ధరలు

తేది ౨౯-౧౧-౪౧
వల్లా ౧కి ౧౨౦ సేర్లచొప్పున వెలలు

వియ్యము	పల్లా ౧కి ధర
	రూ॥ అ॥ పై॥
సిటీ హింబ్లు	[illegible] నుండి [illegible]వరకు
కంబళ్లు	[illegible]
ఢిల్లీజొన్నలు	[illegible]
రాంసాగర్లు	[illegible]
పాలమూరు	[illegible] కొత్త
	[illegible] పాత
అర్కాటి	[illegible] కొత్త
	[illegible] పాత
కొల్హాపురి	[illegible]
బియ్యములు	[illegible]
దేశావరి	[illegible] వరకు
గోధుమలు	
పర్బతి	[illegible]
బన్సి	[illegible] వరకు
అక్కలకోటి	[illegible]
పొటియా	[illegible]
ఎర్రగోధుమలు	[illegible]
తెల్ల జొన్నలు	[illegible] వరకు
పచ్చజొన్నలు	[illegible]
సెనగలు	[illegible] వరకు
కందులు తెల్లవి	[illegible]
మినుములు	[illegible]
ఉలవలు	[illegible]
సజ్జలు	[illegible]
పప్పులు	
సెనగ పప్పు	[illegible]
కంది ,,	[illegible]
సిరిసెనగ,	[illegible]
ఉలవ ,,	[illegible]
మినప ,,	[illegible]
పెసర ,,	[illegible]
బెల్లము [illegible] నుండి [illegible]	
ఉప్పు	[illegible]
ఉల్లిగడ్డ	[illegible]
వరుగు మిరపకాయలు	[illegible] నుండి [illegible]వరకు కొత్త
చక్కెర మణుగు [౪౦ సేర్లు]	
జావా ,, ,,	[illegible]
బొంబాయి ,,	[illegible]
మద్రాసు ,, ,,	[illegible]
నిజామాబాదు ,, ,,	[illegible]
ఎర్రచక్కెర ,, పల్లా	[illegible]
దర్ధచక్కెర ,,	[illegible]
ఎల్లిగడ్డ మణుగు	[illegible]
అల్లం ,, ,,	[illegible]
మణుగు ౧౨ సే	
కొబ్బెరనూనె ,,	[illegible]
కుసుమనూనె ,,	[illegible]
నువ్వులనూనె ,,	[illegible]
వేరుసెనగనూనె ,,	[illegible]
కిరోసిన్ (గ్యాస్), డబ్బా ౧కి	[illegible]
నెయ్యి మణుగు ౪౦ సేర్లు	
విదరు నెయ్యి ,,	[illegible]
తెలంగాణా ,,	[illegible]
కస్తూరి డబ్బా ౧కి	[illegible]
,, తూములు	[illegible]
వేరుసెనగ ,,	[illegible]
పప్పు ,,	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
మారకం	
హాలిక కల్దార్లు	[illegible]
కల్దారుకు హాలీలు	[illegible]

బొంబాయి ధరలు

(డిసంబరు ౧వ తేదిన)

	రూ॥ అ॥ పై॥
కొత్తపత్తి (ఏప్రిల్-మే వాయిదా) కండ్లి (బ్రోచ్)	[illegible]-౦-౦
ఉమ్రాపత్తి (డిసెంబరు-జనవరి వాయిదా)	[illegible]-౦-౦
,, (మార్చివాయిదా)	[illegible]-౦-౦
(నవంబరు ౨౫ తేదీన)	
వెండి (తయారు) తులాలు౧౦౦కి	[illegible]
,, (నవంబరువాయిదాకు) ౧౦౦కి	[illegible]
,, (డిసెంబరు ,,) ,,	[illegible]
బంగారు (తయారు) తులంకి	[illegible]
,, (నవంబరు వా॥) ,,	[illegible]
,, (డిసెంబరు) ,, ,,	[illegible]

గమనిక —

ధరలు పరిశీలనతోనరకు సరియైనవిగా తెలుపుచుందుము- అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు,

జిల్లాలలో ఆర్యసమాజ ప్రచారాలు

శ్రీస్వామి స్వతంత్రానందులవారు

(ఓ-వి.) నల్లగొండ, ౨౭ నవంబరు

రేడుఉదయము ౧౦గంటలకు మోటారుబస్సుద్వారా శ్రీమాన్ స్వతంత్రానందులవారు నల్లగొండకు విచ్చేసిరి. మంగళవాయిద్యములతో శ్రీ ఆర్యసమాజమంత్రి సి. లక్ష్మీకాంతరావుగారు, శ్రీయుత యమ్. నారాయణరెడ్డిగారు, వకీలు మొదలగు నగరప్రముఖులందరు స్వాములవారికెదురేగి స్వాగతమిచ్చి, పుష్పజలాంజలులు గావించి, 'వైదికధర్మకీజై, స్వామిస్వతంత్రానందులవారికీజై' మొదలగుజయధ్వనులతో మోటారుకారులో కూర్చుండబెట్టుకొని వైదికాంధ్రబాలికాపాఠశాల భవనముచేర్చిరి. సాయంత్రము ౬గంటలకు శ్రీయుత పండిత్ భద్రదేవసిద్ధాంతిగారు శ్రీస్వాములవారి విషయమున పరిచయపూర్వకవాక్యములు నుడివినపిమ్మట స్వాములవారు వేదోపదేశమును ఒకగంటకాలముగావించిరి: అనంతరము శాంతిపాఠముతో సభముగిసెను- ఢిల్లీసార్వదేశిక ఆర్యప్రతినిధిసభ అధ్యక్షులగు స్వామిస్వతంత్రానందులవారు ఆంధ్రప్రాంతమున ఆర్యసమాజపరిస్థితులను గమనించుటకుగాను, ఆర్యప్రతినిధిసభ ఆరోపదేశములగు శ్రీ పం॥ భద్రదేవగారిని వెంటనుంచుకొని నల్లగొండమిర్యాలగూడెము సూర్యాపేట, ఖమ్మము, మరియు వరంగల్లుమొదలగు నగరములయందు సంచారముచేసి ౨౮ నవంబరు శుక్రవారము హైద్రాబాదు చేరిరి.

••• ••• •••

[ఓ-వి] మిర్యాలగూడ ౨౮ నవంబరు వృషసం॥ మార్గశిర శు॥౪లు శివాలయంలో స్థానికసమాజప్రధానులైన శ్రీ కే. ఆదినారాయణగుప్త వకీలుగారియాజమాన్యమున సభసమావేశమైనది. స్వతంత్రానంద స్వామిగారు వైదికధర్మోపదేశమునుగురించి ఉపన్యసించిరి- పిమ్మట ప్రధానులవారియొక్కయు శ్రీమాన్ భద్రదేవుగారియొక్కయు ఉపన్యాసములుగురించిజరిగెను

••• ••• •••

[ఓ-వి.] ఖమ్మం నవంబరు ౩౦ శ్రీస్వామి స్వతంత్రానందగారు సూర్యాపేటనుండి ౧౧ గంటలమోటరుకువచ్చే సమాచారము తెలిసినవెంటనే వారికి స్వాగతమిచ్చుటకు పలువురు ఆర్యులు వెళ్ళిరి- వారికిపుష్పమాలతో స్వాగతమిచ్చిరి- ఆదేసాయంత్రం శ్రీ రాం నరసింహాగారి ధర్మశాలలో సభజరిగెను, రెండోరోజు ఉదయము ౯గంటలకు వరంగల్ వెళ్ళిరి. ఆర్యసోదరులందరు స్టేషనువద్దకువెళ్ళి స్వామిగారికి వీడ్కోలుజరిపిరి-

••• ••• •••

జోగిపేట ఆర్యసమాజ సభ

[ఓ-వి.] ౩౦

ఈమార్గశిర శు॥ ౪ మంగళవారము హవనానంతరము జోగిపేట ఆర్యసమాజమందిరములో శ్రీ రంగరావు వకీలుగారిచే జండావందనము జరుపబడెను- యం. వెంకయ్యగారు జండానుగురించి భజనగావించిరి ౧౫౦ మంది సమావేశమైరి. శ్రీగోపాలరావు హైకోర్టువకీలుగారు అధ్యక్షతవహించిరి. ఇది శ్రీపట్నూరి నారాయణ శ్రీపత్ రావువకీలుగార్ల సహాయమున అభివృద్ధినొందినదని ముదల్కర్ గోవిందరావుగారు మాట్లాడిరి- దరుపరి కె- నాగయ్య, యన్- అగప్ప, భీ- మాణిక్యరావుగుప్త గార్లయుపన్యాసములు జరిగెను, సమాజమంత్రిగారు ముందువార్షికోత్సవము మాఘమాసములో జరుగగలదని తెలిపిరి.

••• ••• •••

ఉదారదానము

[ఓ-వి] సదాశివపేట నవంబరు ౨౮ సదాశివపేట ఆర్యసమాజానికి శ్రీమాన్ జోగిపేటపురవాస్తవ్యుడగు నొకదాతకలడు తమపేరును గుప్తముగనుంచి రూ.౫౦లు ఉదారవిరాళమొసగిరి. అందుకుసమాజ ముఖ్యకార్యకర్తలు వారికిహార్దికధన్యవాదములొసగి ఆయైశ్వర్యాభివృద్ధికొరకు పరమేశ్వరుని ప్రార్థించిరి.

ములుకనూరు విశేషములు

(ఓ. వి.) ౨౧

హుజూరాబాదుతాలూకాలోని పెద్దగ్రామములలోనిదొకటి. గృహసంఖ్య (౪౦౦) నాల్గువందలు, జనసంఖ్య (౨౧౫౦) రెండువేలు, ఇచ్చట నొక ప్రాథమికపాఠశాల ఇద్దరుఉపాధ్యాయులు, నొకబంటుకారు హాజరిరిజిష్టరు ప్రకారం (౫౦) మందివిద్యార్థులు గలరు.

ఈసంవత్సరం అదికిబోత్తుగా నీళ్లురానులేకబావులక్రింద చివరఆయాకట్టుకు ౫, ౬ ఎకరములుమాత్రంసాగుఅయ్యి ఒకపెలతదుపరి చెరునీళ్లతో సారకంజరుగుచున్నది. ప్రవాసవైద్యుమాత్రం చక్కగాలేరి వంటచేదిక్కుఏదికాని లభించుటలేనికాలం దుర్భరమౌరుచుని చెప్పనవసరంలేదు- వేసవికాలంపు మక్కువేతలు జరుగుచున్నవేకాని బావులలోనీరు అసంపూర్తిగాకొనసాగించుచున్నది.

తపాలాకార్యములు ౫, ౬ సంవత్సరములనుండి భగీరథప్రయత్నములుజరుగుచున్నవి. భరాతకుకట్టి తపాలాఫీసు తెరిపించుప్రయత్నము నెరవేరుతోలేదో దైవముచెప్పవలెను.

వారమునకొకతూరి (Post man) టపాబంట్రోతు ప్రతిమంగళవారము వచ్చిపోవుచుండునుకాని గ్రామప్రజలు దైనికపత్రికలు తెప్పించుటకు అతికుతూహలులైయున్నారు.

నూతనగ్రంథాలయస్థాపనజరుగు ప్రయత్నము అచిరకాలములోనే నెరవేరగలదు.

టపాళ్ళాఖావారు దయతోనొక పోస్టుబాక్సుపెట్టినారు- వారమునకొకసారి తెప్పుట కేర్పాటుజరుగుచున్నది.

కాశీపేటనుండి కరీంనగరంకోడ్డుదయ్యేవయున్న వెల్దుర్తినుండి సిద్దిపేటకునొకరోడ్డు నూతనము గాక్షామబాధానివారణ పనులలో ఆరంభించి నేటికిసంవత్సరార్ధంఅయినది. పనిజరుగుచున్నది. ఆచిరకాలములో సంపూర్తిఅగునని సూచించబడుచున్నది. ములకనూరుకు ఈరోడ్డు (౩) ఫర్లాంగులదూరమునుండి పోవును-

గీర్వాణభాషాభివర్ధనీసభ, గద్వాల

ఈసభస్థాపింపబడి సుమారు ౨౦ నెలలువిపది. ఇదిప్రతిశుక్రవారం జరుగగలదు. దీనివార్షికోత్సవము కార్తీక॥ ఏకాదశిశుక్రవారం శ్రీమాన్ సంస్థానధర్మాధికారియు శ్రీకార్యకర్తలైన చిలుకూరు వెంకటరాఘవాచారి అధ్యక్షతక్రింద జరిగినది. దీనిముఖ్యోద్దేశ్యములగా గీర్వాణభాషాభివృద్ధి, భాషాంతరమునచదువు విద్యార్థులకు సంస్కృతం ప్రతిదినము ౧ గంటచెప్పుట. సంస్కృతం మొదలైనవార్తాపత్రికలు తెప్పించుట, ప్రతిశుక్రవారం సంస్కృతములోను తెలుగుభాషలోనుఉపన్యాసము చేయుట. శ్రీమాన్ జజ్జు గుండేరావుగారు జయతీర్థాచార్యులు, అనంతరాఘవాచార్యులు శంకరావధానులు, శ్రీరాం దీక్షాచార్యులు మొదలైనవారు ఉపన్యసించిరి. ఉదకుసంస్కృతభాష ప్రాశస్త్యమునుగురించి అధ్యక్షులుపన్యసించిరి. యీ ఆంగ్లకాలములో సంస్కృతభాషకు ఒకస్థానమునిచ్చి సంస్కృతభాషాభివృద్ధిని చేయవలయుననియు దీనికై మహారాణిగారు అవశ్యము సహాయముచేయగలరనియు అధ్యక్షోపన్యాసముతో సభముగిసినది.

"అట్లాంటిక్ పత్రము శుద్ధమోసం"

కామన్సుసభలో పార్లమెంటుసభ్యుని విమర్శ

విదేశాంగమంత్రి ప్రత్యుత్తరము

లండనునగరమున నవంబరు ౨౦ వ తేదీనబ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో సార్వభౌముని ఉపన్యాసమునకు మాక్ గవర్న్ గారు సూచించిన సవరణ ౨౩౬-౨ వోట్లభేదముతో ఓడినది. ఇద్దరుమాత్రమే సవరణకు అనుకూలముగా వోటు చేసిరి మాకుగవర్ గారు స్వతంత్ర కార్మికపక్షమునకు చెందినసభ్యులు. మాక్ గవర్న్ గారి సవరణ ఓడిపోయిన తర్వాత సార్వభౌముని ప్రసంగము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

మాక్ గవర్న్ గారు తమ సవరణను ప్రతిపాదించుచు ఇట్లుపన్యసించిరి-

"మాపక్షమువారికి యుద్ధమనిన గిట్టదు. ఏ కారణముకొరకు యుద్ధముచేసినను, అసమర్థనీయమేనని మాఅభిప్రాయము, ఫాసిస్టు నిరంకుశ పద్ధతులను అంతమొందించుటకుగాను బ్రిటను యుద్ధముచేయుచున్నదని చర్చిలుగారు తలంచుటలేదు, బ్రిటిషుప్రధాని చర్చిలుగారిభావము ఫాసిస్టుభావమును పోలియేయున్నది- బ్రిటను యుద్ధముచేయుట తనకుపోటీగా బయలుదేరుచున్న సామ్రాజ్య కాంక్షగలదేశముల నణచివేసి తన సామ్రాజ్యమును నిలుపుకొనుటకును, వర్తకములో తనతోపోటీపడుచున్న దేశముల నణగద్రొక్కుటకును నైయున్నది-

౧౯౩౭లో చర్చిలుగారు జపానుపక్షమున వాదించిరి. వారప్పుడు జపానుతోబ్రిటను స్నేహముగానుండుట అవసరమనియు ఉత్తర చైనాను జపాను జయించుట అవసరమనియు బ్రిటిషుపరిపాలన లేకున్న ఇండియాలో ఎట్లుఅరాచకముసకో, స్థిరమైనపరిపాలన లభించకున్న చైనాఅట్లు చెడిపోవుననియు చెప్పిరి- కాబట్టి ఫాసిస్టులపరదేశాక్రమణమునకు చర్చిలుగారు ప్రతికూలురు కారనియు పరదేశాక్రమణము చర్చిలుగారికి అయిష్టముకాదనియు స్పష్టము-

అట్లాంటిక్ పత్రము నేటికాలములో జరుగుచున్న మోసకృత్యములలోకెల్ల అగ్రగణ్యమైనది ఇంతటిమోసకృత్యము ఎన్నడును నేనుకనియెరుగను. హిట్లరుజయించిన దేశములకు ఈఛార్టరు స్వాతంత్ర్యము ప్రసాదించుచు పూర్వము బ్రిటను జయించిన దేశములకు స్వాతంత్ర్య మొసగుటకు నిరాకరించుచున్నది.

"ఇండియానుగురించి తమ అభిప్రాయమును చర్చిలుగారిదివరకే విశదముచేసిరి. ఇచ్చటచెప్పకొనదగినంత కాలములో అధినివేశములను హోదాగాని బాధ్యతాయుతపరిపాలనముగాని ఇండియాలోనిరాజకీయపక్షాలు పొందునవకాశము కనుపించదనియు, ఇండియాపరిపాలనను ఆదేశములోని రాజకీయపక్షము చేతికి ఒప్పగించుటకు వీలులేదనియు వారు ఉచితముగా చెప్పిరి. బ్రిటను ఆక్రమణలోనున్న వలసరాజ్యముకూడ అధినివేశ ప్రతిపత్తి యొసగుటకు తాము ప్రతికూలురమని చర్చిలుగారే ఒప్పుకొనినారు.

నేను భ్రాంతిపడుటలేదు. అమెరికాసంయుక్తరాజ్యము బ్రిటనుచేతి జర్మనీని ఓడగొట్టించి యూరోపుఖండమును తనపరికులతో పంచి తన వర్తకము వృద్ధిచేసికొనుటకు యోచించుచున్నది-

ప్రపంచమున గొప్పరాజ్యముగా జపానునిలువజాలనిచో, జర్మనీనిఅణచివేసినతర్వాత బ్రిటను అమెరికా సంయుక్తరాజ్యములు జపానును అణగద్రొక్కగలవు. స్టాలిను చర్చిలుగారలు ఒకరినొకరు అనుమానించు మిత్రులు. రష్యనులు మరణించుచో వర్తకములో బ్రిటనుకు పోటీతగ్గును. అందుకే రష్యా సహాయము,

జర్మనీనిఓడించుటకు తగినసాధనము అట్లాంటిక్ చార్టరుకాదు. సోషలిస్టుచార్టరేఅందుకుతగిన సాధనము. సోషలిస్టుతత్వము బ్రిటనుప్రచారముచేయవలెను. అట్లుచేసినచో జర్మనీలోను ఇతర యూరోపుదేశములలోనుగల కార్మికులుతిరుగబడి హిట్లరుబలమును నాశముచేయగలరు.!!

ఈడెనుగారి ప్రత్యుత్తరము

బ్రిటిషువిదేశాంగమంత్రియగు ఈడెనుగారిట్లు ప్రత్యుత్తరమొసగిరి: —

"ఇండియాలో బ్రిటిషువారి పరిపాలనను, యూరోపులో హిట్లరుపరిపాలనను మాక్ గవర్న్ గారు పోలికచూపినారు. ఇండియాలోభారతీయులు బానిసలుగానున్నారనివారుచెప్పిరి. వారుచెప్పినమాట వారేనమ్ముచున్నారోలేదో నాకుసందేహము. ఇండియాలోకొన్నికోట్లమంది భారతీయులున్నారు. అదేశములోనున్న బ్రిటిషుఅధికారులసంఖ్య అత్యల్పము. సంస్థానములలో బ్రిటిషువారుఅరుదు. భారతీయులకుసంబంధించిన సమస్యలలో నూటికితొంబదిరాష్ట్రసంస్థలలో పరిష్కృతమగుచున్నవి. రాష్ట్రములపరిపాలన భారతీయులచేతులలోనున్నది. ఇండియా పరిపాలింపబడుచున్న విధమునుగురించి తమకిష్టమువచ్చినరీతిగా విమర్శించుటకు మాక్ గవర్న్ గారికధికారమున్నదిగాని వారుబ్రిటిషుపరిపాలన యొక్క శ్రేష్ఠతను తెలుపుఅంశములను ఎందుకుచెప్పుచున్నారు? ఇండియాలోసంస్థానములు బ్రిటిషుపరిపాలనలోగాక భారతీయులగురాజుల పరిపాలనలోనున్నవని వారెందుకుచెప్పలేదు? బ్రిటిషుపరిపాలనబాగుండనిచో, బ్రిటిషిండియాలోనిభారతీయులు, సంస్థానములకేలపోలేదు? ఇందుకునిజమైనకారణమొక్కటే భారతీయులలో-చాలామందికి కొందరుభారతీయులపరిపాలన యిష్టములేదు భారతీయులుకొందరు తమనుపరిపాలించుట వారికిసహనీయముగాలేదు, ఇటువంటిచిక్కుసమస్యలున్నవి- ఈవిషయమును మాక్ గవర్న్ గారు మరుగుపరచిరి. ఐదారు భారతీయసైనికులడివిజనులు కొలదివారములుగా బ్రిటిషువారితోకలసి శత్రువుతోపోరుచున్న సంగతిని మాక్ గవర్న్ గారెందుకుచెప్పలేదు? బ్రిటిషుపరిపాలనను జర్మనుపరిపాలనను పోలికయున్నదని వారుచెప్పినచో ఇండియాలోఐచ్ఛికముగా భారతీయులు సేనలోచేరి బ్రిటనుకుసహాయము చేయుచున్నట్లుగానే యూరోపుదేశములోను పోలాండు జెకోస్లోవేకియానార్వేలప్రజలు సైన్యములోచేరి జర్మనీపక్షమున ఎందుకుయుద్ధముచేయుటలేదు? ఈదేశములవారిని కొలదిమందినిగూడ జర్మనీతనపక్షమున సైనికులుగా చేర్చుకొనజాలకపోయెను, ఇందుకుకారణమేమనగా హిట్లరుపరిపాలన నిరంకుశపరిపాలన బ్రిటిషుపరిపాలన అట్టిదికాదు-

---

ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘము

పాలకవర్గ సమావేశము

౧౯౪౧వ నవంబరు ౨౨-౨౩ తేదీలలో విశాఖపట్టణమునందలి హిందూసభాభవన మందిరమున శ్రీ మారేపల్లి రామచంద్ర శాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమైన ఆంధ్రదేశగ్రంథాలయసంఘపాలకవర్గమువారు (౧)౨౫వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను తెనాలితాలూకా పెదపాలెములో జరుపుటకును, ఇదివరలో ఆంధ్రదేశగ్రంథాలయ సంఘపక్షమున నడుపబడిన "గ్రంథాలయ సర్వస్వము"అను పేరుతోనే ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘపత్రికను ప్రచురించుట ఉద్యమప్రధానులకు హితవుగ కనబడుచున్నందున "ఆంధ్ర గ్రంథాలయము"అను పేరుబదులు "గ్రంథాలయసర్వస్వము"అనుపేరుతోనే పత్రికను ౧౯౪౨వ సం॥ జనవరినుండి ప్రచురించుటకును, (౩)సుమారు ౨౦ సంవత్సరములకాలమునుండి గ్రంథాలయోద్యమవ్యాప్తికై ఎడతెగక పాటుపడుచున్నట్టియు, కుమునవల్లి (భీమవరం తాలూకా-పశ్చిమగోదావరి)లోని శ్రీ వీరేశలింగకవి సమాజస్థాపకులై నాటినుండి నేటివరకు దానిని నిర్విఘ్నముగ నిర్వహించుచున్నట్టియు గ్రంథాలయపితామహులు శ్రీ భూపతిరాజుతిరుపతి రాజుగారిని తగురీతిని సన్మానించుటకును, ఈసందర్భమున వారికొరకార్థము ప్రకటించు నిమిత్తమొక సంచికను తయారుచేయుటకును. ఈకార్యములను నిర్వహించుటకు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు, డాక్టరు పాలకోడేటి సత్యనారాయణరావుగారు, డాక్టరు తేతలిసత్యనారాయణమూర్తిగారు, శ్రీ వేగేశనసూర్యపరాజుగారు శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు (సమావేశకర్త) సభ్యులుగాగల ఉపసంఘమును నియోగించుటకును తీర్మానములను ఆమోదించినారు.

పా. నాగభూషణం

బెంగుళూరు అప్పగింత

బెంగుళూరుసివిల్, మిలిటరీస్టేషనును మైసూరుదర్బారుకిచ్చువిషయమున త్వరలోప్రకటనచేయబడునని సూచనలవపడుచున్నవి.

Golkonda Patrika

Volu 16 — No 59 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 4—12—1941

ఇస్లాంలో పరసహనము

రాధాకృష్ణన్‌గారి ఉపదేశము

దక్కా విద్యాపట్టభద్రుల స్నాతకోత్సవసమయమున సర్. యస్. రాధాకృష్ణన్ గారు నవంబరు ౨౫వ తేదిన ఉపన్యసించుచు ఇస్లాం మతములో పరసహనమున్నదని చెప్పిరి. ఆ భాగములందలి విషయములీదిగువ తెలుపబడినవి.

“అన్ని జాతులవారలును అన్ని మతములవారలును సోదరులైయుండుట హిందువులయొక్కయు బౌద్ధులయొక్కయు మతముల ప్రకారము సంప్రదాయసిద్ధమైనదను సంగతి ప్రసిద్ధము— ఉదారమగు జీవనమునకు ఇస్లాంమతము విరుద్ధమై యున్నట్లు వాదించుచున్నారు— కాని అట్లుకాదు. ఖురానులో కఠినములైన వచనములలో అనేకములు పరసహనమును బోధించుచున్నవి— భారతదేశమునకు మూడభగవంతుడు మాతలను పంపెననుటను తెలుపుటకు గ్రంథమందు ప్రమాణమున్నదని ముసల్మానులు విశ్వసించుదురు హిందూరాజులును బౌద్ధరాజులును భిన్నమతాచారసంప్రదాయములను ఉందనిచ్చిరి. [illegible]

[illegible]

భారతదేశ వార్తాపత్రికల ఎగుమతిపై నిషేధం

లండన్ నవంబరు ౨౮

“భారతదేశంలో చిన్న వార్తాపత్రికల ఎగుమతి అనుమతిపత్రము ఇవ్వరేమి? అందుకు కారణమేమి?” అని ప్రశ్నిస్తూ పార్లమెంటు కామన్సు సభలో నవంబరు ౨౭వ తేదిన గార్డనర్ మాక్లీన్ గారు అడిగిన ప్రశ్నకు ఇండియామంత్రి అమెరీ గారిట్లు జవాబిచ్చిరి “శాసనసభలకు చేరిన సమాచారము ప్రకారము, భారతదేశంనుండి ఉత్పత్తి కాలకు ఎగుమతిచేయరాదని నిషేధించబడిన వార్తాపత్రికలు పోయినసాలుపత్రికలలో మొత్తము ౧౦౦౦ వరకున్నవి, అనిన్నీ కారణాలు నాకు తెలియవు. కాని యేదు పత్రిక విషయంలో వేరువేరు కారణాలుండవచ్చును. యుద్ధయత్నానికి సంబంధించిన కారణాలే అధికంగా వున్నవనుట కుమ్మట్టుకునుండేమంటేదు.

“ఆట్టినిషేధంవల్ల భారతదేశంలో చాలా రాళ నష్టము మన్నదని అమెరీగారికి తెలుసునా? ఇన్ని వార్తాపత్రికలను ఎందుకు అణచివేసిరో కారణము తెలుసుకొనుటకు అమెరీగారు ఇంక నూతనా [illegible]

[illegible]

వెట్టిచాకిరి వ్యతిరేకవారము

(శ్రీ రావినారాయణరెడ్డిగారు)

మ-ఘ-వ-శ్రీనిజాంప్రభువుగారు (గుల్అర్డి మెహమ్) ౧౩౩౭ ఫ-లో తమఅధ్యక్షతోత్సవసంస్మృతిగా, అంతకుముందు ఆచరణలోనున్న వెట్టిచాకిరివిధానముపై నష్టములను గమనించి, అట్టివద్ధతి విరుద్ధపరచుచు, ఒక ఫర్మానును జారీచేయుండిరి. ఆప్రకారము శాబ్దాన్ని జాము నిర్వహించు నియమములు సిద్ధముచేయుటకై, ప్రభువుగారి ఆంగీకారముతో (౩. నవఖ్యంబారు) ౧౩౩౯ఫ.లో ౩ సంఖ్యగల గష్టిద్వారా భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారు ప్రకటించిరి. దాని సమగ్రస్వరూపమును “దక్కన్ లారిపోర్ట్” ౧౧ సంపుటములో “కొసనములు ఆజ్ఞలు” (ఖవానీన్ వ ఆహకాం) అనుభాగములో చూడవచ్చును. వాటినుండి దాదాపు అరగా సుమారు ౧౦ సంవత్సరములనుండి ఆనియమములు ఆచరణలోనున్నను విధానము లోపాత్రము ప్రశంసనీయమగు మార్పుగలుగలేదు, తమసమ్మతముఖ్యముగా ప్రభుత్వోద్యోగులకు సంబంధించినదికాబట్టియు, నియమములు ఆచరణలోనుంచువారు వారేకాబట్టియు, నియమపాలనలో భిన్నించుచు మాచుచున్నాము.

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.